

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

మోదీపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది -సీఎం



సంపుటి : 14 సంచిక : 125 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 05-05-2026 పేజీలు :12 వెల :03/-

## గంగోత్రి - గంగాసాగర్ వరకు కమల వికాసం

☐ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ☐ బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. ☐ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. ☐ గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. ☐ పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ☐ బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు.



## స్టాలిన్ ఓటమి



చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె చీఫ్ ఎంకే స్టాలిన్ ఈ ఎన్నికల్లో కొళత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఈ స్థానంలో టివికె పార్టీ అభ్యర్థి విఎస్ బాబు చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. 1996 తర్వాత ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టివికె 108 స్థానాల్లో, 59 స్థానాల్లో డిఎంకె, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. ఇంకా కౌంటింగ్ కొనసాగుతోంది.చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో టివికె విజయ కేతనం ఎగురవేసింది.ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి పోటీ ఇచ్చింది.

## ఇది గెలుపు కాదు లూటీ -బెనర్జీ



బెంగాల్‌లో షాకింగ్ తీర్పుపై మమతా బెనర్జీ మేం పుంజుకుంటాం.. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ పార్టీ తృణముల్ కాంగ్రెస్ వర్గాల్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. నాలుగోసారి అధికారం దక్కించుకోవాలని ఆశించిన మమతా బెనర్జీకి ఈ ఫలితాలు పెద్ద షాకే ఇచ్చాయి. ఈ ఓటమిపై స్పందించిన ఆమె, ఇది ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చిన గెలుపు కాదని, పూర్తిగా 'లూటీ' అని ఆమె ఆరోపించారు.ఫలితాల సరళిని బట్టి మమతా బెనర్జీ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఇప్పుడు బీజేపీ కమిషన్‌గా మారిందని ఆమె ఆరోపించారు. బీజేపీ సుమారు 100కు పైగా స్థానాలను లూటీ చేసిందని, దీనిపై తాము చేసిన ఫిర్యాదులను అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆదర్శవంతమైన విపక్షంగా ఉంటాం -స్టాలిన్

◆ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తున్నామని, విజేతలను అభినందిస్తున్నామని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ◆ డీఎంకే ప్రభుత్వం సాధించిన రికార్డును స్టాలిన్ సమర్థించుకున్నారు. ◆ గత ఐదేళ్లలో ఎన్నో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. ◆ తమిళనాడు ఉన్నతికి పాటుపడ్డామని, వివరించారు. ◆ డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రసివ్ అలెయన్స్‌కు మద్దతుగా నిలిచి ఓటు వేసిన వారికి, ఓటు వేయడం మరిచిపోయిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.



## మోదీ నాయకత్వంపై ఫలితాలే నిదర్శనం: పీవీఎన్



ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ నాయకత్వంపై ప్రజలకు గట్టి నమ్మకం ఉందని వెల్లడించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లభించిందని.. తమిళనాడులో హంగ్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, డిజిటల్ పురోగతికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు. దేశాభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

## వైసీపీకి గుండు సున్నా ఖాయం -మంత్రి నారాయణ



ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఈరోజు (సోమవారం) ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంపై గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిందని... పరిశ్రమలు వెళ్లిపోయాయని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని విమర్శించారు.అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సీఎం చంద్రబాబు అనుభవంతో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలిపారు. యువనేత లోకేశ్ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది దేశంలో వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఏపీకి వచ్చాయని తెలిపారు. పరిశ్రమలు వస్తే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుందని చెప్పుకొచ్చారు.

## దాసరి 79వ జయంతి



తెలుగు చిత్ర పరిశ్రమకు వన్నె తెచ్చిన లెజెండరీ దర్శకుడు దాసరి నారాయణరావు 79వ జయంతిని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ అంబటి మధుమోహన్ కృష్ణ ఌ. దాసరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లార్పించారు. ఎన్నో విజయవంతమైన సినిమాలను నిర్మించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరం పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ట్రెజరర్ కె. రవీంద్రనాధ్ ఠాగూర్ బాబు, కార్యవర్గ సభ్యులు పులి రమణారెడ్డి, ఉప్పాల వెంకట్రావు, యమ్. యస్. చౌదరి, అనగాని శ్రీనివాసరావు, బందెపురపు మూర్తి, డి. రోజేశ్వరరావు, ఛాంబర్ సభ్యులు బెల్లం జయకుమార్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలోనే అడ్డంకులు



జిల్లాలో పెద్దగెడ్డ జలాశయం నుంచి పైప్‌లైన్ ద్వారా సాగునీరు అందించే పనులకు అవాంతరాలు వీడడం లేదు. ఆదిలోనే అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఇప్పటికి నాలుగుసార్లు టెండర్లు పిలిచినా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ పైలెట్ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు.పెద్దగెడ్డ ప్రాజెక్టు నాలుగుసార్లు టెండర్లు పిలిచినా.. ముందుకు రాని కాంట్రాక్టర్లు జిల్లాలో పెద్దగెడ్డ జలాశయం నుంచి పైప్‌లైన్ ద్వారా సాగునీరు అందించే పనులకు అవాంతరాలు వీడడం లేదు. ఆదిలోనే అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఇప్పటికి నాలుగుసార్లు టెండర్లు పిలిచినా.. కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఈ పైలెట్ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మోడర్నైజేషన్ ఆఫ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అండ్ వాటర్ పైలెట్ ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాను ఎంపిక చేశాయి. వాస్తవంగా పాచిపెంటలో ఉన్న పెద్దగెడ్డ జలాశయం నుంచి పాచిపెంట మండలం, విజయనగరం జిల్లాలోని రామభద్రపురం మండలంలో 7,500 ఎకరాలకు పైపులైన్ ద్వారా సాగునీరు అందించాలని నిర్ణయించారు. దీని కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటా యించాయి. జీఎస్‌టీతో కలిపి రూ.73.50 కోట్ల అడ్మినిస్ట్రేటివ్ ఆమోదంతో టెండర్లను పిలిచారు. కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతంతో కలిపి.. సుమారు రూ.56 కోట్ల విలువైన పనులను చేపట్టాల్సి ఉంది. అయితే కొన్ని నెలలుగా ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖాధికారులు టెండర్లను పిలుస్తున్నా ఫలితం ఉండడం లేదు. ఐదోసారి టెండర్లను పిలిచేందుకు ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖాధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. వారం రోజుల్లో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ఈ పనులు ఎవరు దక్కించుకుంటారన్నది ప్రశ్నార్థకంగా మారింది.

# గొంతెండుతోంది సారూ- మమ్మల్ని జర పట్టించుకోండి

**బసాపురంలో ప్రజలకు తాగునీటి కష్టాలు**



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం మేజర్ గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో ప్రజలకు వేసవిలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. వేసవి పది రోజుల నుంచి ట్యాంకులకు సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు చుక్క నీటి కోసం అల్లాడిపోతున్నారు. మోటార్ సాంకేతిక సమస్యతో చెడిపోవడంతో తాగునీరు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మండుతున్న ఎండలతో నీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. వేసవికాలంలో మంచినీటి సమస్య ఉత్పన్నం కాకూడదన్న మండల అధికారుల చెబుతున్న గ్రామస్థాయిలో అధికారులు విఫలం అవుతున్నారని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు.తాగే ఎందుకు, వాడుకునేందుకు నీరు లేక దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.మండు వేసవిలో తాగునీరు లేక ప్రజలు విలవిలలాడుతున్నారు.అధికారులు స్పందించి మోటర్ ను రిపేరు చేసి,తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ







**నంద్యాల ప్రతినిధి. మే 04. (పల్లె వెలుగు ):**

నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమవారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు.సోమవారం కీర్తిశేషులు చందా లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా కుమారుడు చంద్రమోహన్ భార్య కృష్ణవేణి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ నాగరాజు,ట్రెజరర్ జనార్ధన్,లయన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లెలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని వినతి

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు అధికారులను కోరారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్ కి వినతి పత్రం అందజేశారు.బస్సు షెల్టర్ లేకపోవడంతో బస్సుల కోసం గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎండలో రోడ్డుపైనే నిలబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రోడ్డుమీద నిలవడంతో ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నందున నంద్యాల -గాజులపల్లె ఈ మార్గంలోని సర్వీస్ రోడ్డు పక్కన బస్ సెంటర్ ను ఏర్పాటు చేసి నట్లయితే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులకు వివరించారు. అంతేకాకుండా వర్షాకాలంలో వానలకు, ఎండాకాలంలో ఎండకు రోడ్లపై నిలబాలసిన పరిస్థితి నెలకొన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకోసం ఈ సమస్యను పరిశీలించి అధికారులు వెంటనే బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాకర్ల శివ,మహేంద్ర, రవి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కొర్ర పోలూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కారణంగా పొలాలు కోల్పోయిన రైతులకు పూర్తి న్యాయం జరగాలి

**స్పందనలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్ డి పి ఐ) జిల్లా నాయకులు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



నంద్యాల జిల్లా గడివేముల మండలం కొర్ర పోలూరు గ్రామ పరిధిలో నిర్మించిన సబ్‌స్టేషన్ కారణంగా అనేక మంది రైతులు తమ పొలాలను కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రభుత్వ అధికారులు సబ్‌స్టేషన్ నిర్మాణం పేరుతో రైతుల భూములను స్వాధీనం చేసుకుని, బదులుగా సాగు చేయడానికి పనికిరాని భూములను చూపించడం రైతులకు తీవ్ర అన్యాయమని వారు తెలిపారు. అదికూడా కొంతమంది రైతులకు మాత్రమే పరిమితమై ఉండటం, మిగతా బాధిత రైతుల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సందర్భంగా ఎస్‌డిపిఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం మరియు ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ కోసం తమ సాగుభూములను ఇచ్చిన రైతుల కష్టాలను పట్టించుకోకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. సరైన పరిహారం ఇవ్వకుండా, సాగుకు పనికిరాని భూములను చూపించడం పూర్తిగా అన్యాయం” అని విమర్శించారు. అదేవిధంగా సాగుకు పనికివచ్చే భూములు మాత్రమే రైతులకు ఇచ్చి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.ప్రతి రైతుకు సమాన న్యాయం చేయాలి. కొంతమందికి మాత్రమే భూములు చూపించి మిగతా రైతులను నిర్లక్ష్యం చేయడం మంచి పద్ధతి కాదు అని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారము మరియు సాగుకు అనువైన భూమి చూపించి సరైన పరిష్కారం చూపాలి” అని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు గ్రామ రైతులు మరియు ఎస్‌డిపిఐ నాయకులు కలిసి మెమొరండం సమర్పించారు. గ్రామ రైతులతో పాటు జిల్లా కమిటీ సభ్యుడు టీ కరిముల్లా, కుర్రపోలురు గ్రామ మాజీ సర్పంచ్ మాలిక్ భాషా, పాల్గొన్నారు.

# అరటిపంట దిగుబడులకు ఆదరణ







**మహానంది, పల్లె వెలుగు**

అరటి పంట దిగుబడులకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంటుందని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ ప్రియాంక సర్కార్,ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ మూల ప్రతాపరెడ్డిలు పేర్కొన్నారు.సోమవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని అరటి ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ కార్యాలయం వద్ద క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇండ్‌గ్యాప్ పొలంబడి సర్టిఫికేషన్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్, ఆఫీస్ ఆడిట్ నిర్వహించి, ఇండ్‌గ్యాప్ ప్రమాణాల ప్రకారం పంటల, రికార్డుల నిర్వహణ, నాణ్యత నియంత్రణ వంటి అంశాలను పరిశీలించారు.అరటి పంట దిగుబడి, ఎగుమతి అవకాశాలు, అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న డిమాండ్ అంశాల గురించి,వరి పొలాల్లో గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ గ్యాప్ పై రైతులకు అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ.. ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా రైతులకు అధిక అవకాశాలు లభిస్తాయన్నారు. పండ్ల పంటలకు గ్లోబల్ గ్యాప్ ప్రమాణాలకు సమానమైన నాణ్యతను సాధించడానికి బెంచ్‌మార్క్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. ఏపీ ఎస్ ఓ పి సి ఎ, వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, పురుగుమందుల అవశేషాలు లేని సురక్షితమైన ఆహార ఉత్పత్తులను వినియోగ దారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. ఎఫ్‌పీఓలను డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లో చేర్చి మార్కెట్ లింకేజెస్ మెరుగు పరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ ఆడిట్ కార్యక్రమం రైతులకు నూతన మార్కెట్ అవకాశాలు, ఎగుమతి మార్గాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రైతులకు సర్టిఫికెట్లు ఉంటే మంచి గుర్తింపు ఉంటుందన్నారు.అరటి, పసుపు పంటలను ఇండ్‌గ్యాప్ సర్టిఫికేషన్‌లో నమోదు చేయడానికి రైతులు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు, ఎఫ్‌పీఓ ఛైర్మన్, ఆర్గానిక్ ఇన్‌స్పెక్టర్లు బి. తరుణ్ రెడ్డి, ఆర్‌వి సునీల్ కుమార్ రెడ్డి, ఎవాల్యుయేటర్ అష్రఫ్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్ర శేఖర్, రైతులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల బండ్లు పంపిణీ









**కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ**


**ఆదోని (పల్లె వెలుగు) :**

ఈరోజు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం సునయన ఆడిటోరియంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల బండ్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ తో కలిసి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయక పథకాలు విభిన్న ప్రతిభావంతుల జీవనోపాధిని మెరుగుపరచడంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారికి స్వయం ఆధారిత జీవనం సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల) సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం “ఇంద్రధనస్సు” పేరుతో 7 ముఖ్య పథకాలను అమలు చేస్తోంది అందులో భాగంగానే అందులో భాగంగా సహాయక పరికరాల పంపిణీ ఇవి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఆత్మనిర్భరతను పెంపొందించడం లక్ష్యంగా రూపొందించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభవంతుల వయోవృద్ధుల చైర్మన్ నారాయణ స్వామి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా జనరల్ సెక్రెటరీ నాగరాజు యాదవ్, దివ్యాంగుల ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, సోమిశెట్టి శ్రీకాంత్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు



# ప్రజా సమస్యల పరిష్కారంపై విశ్వాసం పెంపొందించాలి




13 మండలాల్లో ఒక్క ఫిర్యాదు కూడా లేకపోవడం.. గ్రీవెన్స్ వ్యవస్థపై అసంతృప్తి -

అధికారులకు షోకాజ్ నోటీసులు.

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ముందు కె పి ఎల్ లు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి.

జిల్లా ర్యాంకింగ్ ను మెరుగుపరచండి.

ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో ఆర్డీఓల ప్రత్యక్ష భాగస్వామ్యం.

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సంతృప్తి పెంపు, సేవల మెరుగుదల, సమయానుకూల పరిష్కారం లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత ఉందన్నారు. గత వారం 13 మండలాల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు. ఈ నెల 7, 8 తేదీలలో జరిగే కలెక్టర్ల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను (కె పి ఎల్ లు) తక్షణమే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ పారామీటర్ల ఆధారంగానే జిల్లాకు ర్యాంకింగ్ నిర్ణయించబడుతుందని తెలిపారు. గ్రీవెన్స్ వ్యవస్థ బలోపేతానికి కొత్త విధానం. జిల్లా కేంద్రంలో రోజుకు 300-400 వరకు గ్రీవెన్స్ దరఖాస్తులు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే ప్రజలు కలెక్టరేట్‌ను ఆశ్రయిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీఓలు నేరుగా పాల్గొని తమ డివిజన్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ అనంతరం వారితో సమీక్ష నిర్వహించి పరిష్కారాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రజలు స్థానిక స్థాయిలోనే న్యాయం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్క గ్రీవెన్స్ నమోదు కాని మండలాల అధికారులపై చార్జెస్ ఫ్రేమ్ చేయాలని, సంబంధిత అధికారులు ఈ నెల 11 వ తేదీ కలెక్టర్ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాను రాష్ట్రంలో మొదటి 10 స్థానాల్లో నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఏ విభాగం 14వ ర్యాంక్ కంటే దిగువన ఉంటే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ప్రస్తుతం కొన్ని విభాగాల్లో జిల్లాకు తక్కువ ర్యాంకులు రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆన్‌లైన్ సేవలు – పెండింగ్ పనులపై దృష్టి  వివిధ శాఖలకు సంబంధించిన ఆన్‌లైన్ ఎంట్రీలు సమయానికి చేయకపోవడం వల్లే ర్యాంకులు పడిపోతున్నాయని పేర్కొన్నారు. లేబర్, ఫిషరీస్, ఇండస్ట్రీస్ వంటి శాఖల పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమావేశాలకు సమర్పించే నివేదికలు సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండాలని, పథకం లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు. బెస్ట్ ప్రాక్టీసెస్ – వినూత్నతకు ప్రాధాన్యం. జిల్లాలో వినూత్న పద్ధతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జలాల పునరుద్ధరణ, డానిష్ ఫైబర్ రోడ్ల నిర్మాణం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో నైలాన్ స్ట్రిప్స్ వినియోగం వంటి ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్‌కు సంబంధించిన నిధులు, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, ఆన్‌లైన్ డేటా ఎంట్రీలు వంటి పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ఏ విభాగంలోనూ జిల్లా పేరు తక్కువ పనితీరుతో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 109 ఫిర్యాదులు





విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దు.... అధికారులకు ఆదేశాలు.

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 04-05-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 109 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారులు (మధ్యవర్తులు) చెప్పే మాయ మాటలకు ప్రలోభపడి డబ్బులు ఇచ్చి ప్రజలు ఎవ్వరూ మోసపోవద్దు. అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులలో కొన్ని..... 1.నంద్యాల టౌన్ ఇస్లాంపేటకు చెందిన వ్యక్తి మమ్మల్ని నమ్మించి నాకు మరియు నా కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని మా వద్ద నుండి పది లక్షల రూపాయలు మరియు బంగారము తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మమ్మల్ని బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని గట్టాలనగర్ కు చెందిన బాధితురాలు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2.మేము ములాన్ పేట నందు నివాసం ఉంటున్నాము. మేము మా బంధువుల పెళ్లికి వెళ్లి వచ్చేసరికి మా ఇంట్లో ఉన్న నల్లపూసల దండ కనిపించడం లేదు విచారించి మాకు న్యాయం చేయగలరని నంద్యాల పట్టణానికి చెందిన ఇర్ఫాన జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3.నా భర్త ఆస్తి కోసం నన్ను శారీరకంగా ,మానసికంగా హింసిస్తున్నాడని, దీనికి మా అత్త మామలు కూడా మద్దతు ఇస్తున్నారని, నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4.శ్రీశైలక్షేత్రం వాల్మీకి అన్నదాన సత్రంలో జరుగుతున్న అవినీతి, ద్రవ్య దుర్వినియోగం గురించి మరియు అభివృద్ధి నిరోధకము గురించి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిడ్డయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై త్వరతగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ఘోర రోడ్డు ప్రమాదం



**శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా) పల్లె వెలుగు** : ఆగివున్న లారీని ఢీకొన్న అంబులెన్సు నలుగురు దుర్మరణంతిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని నాయుడు పేట-పూతలపట్టు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అంబులెన్స్ వేగంగా ఢీకొట్టిన సంఘటనలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ కథనం ప్రకారండ పశ్చిమ బెంగాల్ హుగ్లీ జిల్లా అస్తమా రోగి బ్రీజా డోలాయ్ కు అత్యవసర చికిత్స కోసం బెంగుళూరు తీసుకెళ్లేందుకు బంధువులు ప్రయివేట్ అంబులెన్సులో ఆదివారం బయలుదేరారు. సోమవారం తెల్లవారుజామున శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని బృందావన్ హోటల్ వద్ద జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న లారీని అంబులెన్స్ డ్రైవర్ గమనించకపోవడంతో అతివేగంతో వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.

# ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**డోన్. మే 04 (పల్లె వెలుగు ) :**

ఈ నెల 9, 10 వ తేదీన నెల్లూరు లో జరుగుతున్న ఆవాజ్ 3 వ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సి పీ యం పార్టీ కార్యాలయంలో ముస్లిం మైనార్టీల సమావేశానికి హుస్సేన్ భాష అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవాజ్ కమిటీ నియోజకవర్గం అధ్యక్షులు జలదుర్గం అబ్దుల్ రసూల్,ప్రధాన కార్యదర్శి ఎస్‌ఏ చిన్న రహిమాన్లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం తమ మతోన్మాద కార్పొరేట్ రాజకీయం నడుస్తుందని ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో దేశ సమైక్యత సమగ్రతను కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం, లోకిక శక్తులతో కలిసి అవాజ్ విశేష కృషి చేస్తుందని, రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సబ్ ప్లాన్ చట్టం,దుల్హాన్ పథకం, 10 శాతం రిజర్వేషన్,మౌజన్, ఇమాములకు జీతాలు పెంపు,అనేక సమస్యలపై ఆవాజ్ పోరాటం చేసిందని వారన్నారు.భవిష్యత్తులో ఈ మతోన్మాద దాడులను అరికట్టుటకు, మైనారిటీలను చైతన్య పరచడానికి, అభివృద్ధి పరచడానికి అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆవాజ్ నాయకులు తెలిపారు.ఈసమావేశంలో ఖాజా హుస్సేన్, మహమ్మద్ రఫీ, షేక్షావలి, ఖాజా, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా హుస్సేన్ బాషా పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల పాత బకాయిలు వెంటనే విడుదల చేయాలి

డీఆర్వోకు వినతిపత్రం సమర్పించిన నాయకులు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల పాత బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ ను కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండలను సైతం లెక్కచేయకుండా ఉపాధి పనులకు వెళుతున్న పేద కూలీలకు నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వేతనాలు అందకపోవడంతో కూలీల కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. అలాగే ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ కూలీలకు పని భద్రత కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుంటూనే, కూలీల హక్కులను కాపాడాలని కోరారు. ఈ వినతిపై జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందిస్తూ, నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజు నుంచే సాంకేతిక ఇబ్బందులను తొలగించి, వివిధ ప్రాంతాల్లో ఆగిపోయిన పాత బకాయిలను కూలీల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు గోస్పాడు నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ పై కలెక్టర్ అసంతృప్తి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 4 :**

మండల కేంద్రంలో ప్రతి సోమవారం నాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకుగాను పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. అయితే ప్రజలు మండల కేంద్రాలను వదిలి జిల్లా కేంద్రానికి వచ్చి సమస్యల రూపంలో దరఖాస్తులను సమర్పించడాన్ని జిల్లా కలెక్టర్ తప్పు పట్టినట్లుగా తెలిసింది. మండలాలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిష్కరించకపోవడం వల్లే ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు ఉండటం పై కలెక్టర్ సంబంధిత అధికారులపై తీవ్ర సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా సమాచారం. ఈ విషయంపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఇకనుండి ప్రతి సోమవారం నాడు జరిగే పి జీఆరెస్ కార్యక్రమంలో సంబంధిత ఆర్డీవోలు పాల్గొని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించినట్లుగా తెలుస్తోంది. బండిఆత్మకూరు మండలంలో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయా లేదా? అన్న విషయాలను అధికారులు బహిర్గతం చేయడం లేదు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారా లేదా అన్న అనుమానం కూడా తలెత్తుతూ ఉంది. మండల స్థాయిలో పనిచేస్తున్న అధికారులందరూ సోమవారం నాడు పి జి ఆర్ ఎస్ కు హాజరవుతూనే ఉన్నారు. అయితే ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పాత్రికేయులకు తెలియజేయకపోవడం వింతగాను విడ్డూరంగాను ఉంది. సోమవారం నాడు జరిగిన పి జి ఆర్ సి కు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చిందని ఓ అధికారి పేర్కొనడం గమనార్హం. మండలంలోని కొన్ని గ్రామాలలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతున్నాయని, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందింది. ఈ విషయాన్ని సంబంధిత ట్రాన్స్కో అధికారిని ప్రశ్నిస్తే, గ్రామాలలో వీధిలైట్లకు సంబంధించి స్విచ్ ఆన్ సిస్టమును ఏర్పాటు చేసుకోవాలని, అది కూడా గ్రామపంచాయతీ కార్య దర్శిలే దీనికి పూనుకోవాలని చెప్పడం కొసమెరుపు.

## ఆదోని జిల్లా కోరుతూ, సబ్ కలెక్టర్ కు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు





**ఆదోని (పల్లె వెలుగు) :**

ఆదోని జిల్లా సాధన జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 170వ రోజు రిలే నిరాహార దీక్ష అంశాన్ని సంబంధిత ప్రభుత్వాధికారుల చేత కుటమి ప్రభుత్వానికి అందజేయాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు స్థానిక తాసిల్దార్ మరియు ఆదోని సబ్ కలెక్టర్ మెమోరాండం ఇవ్వడం జరిగింది ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని మరియు నాలుగు నియోజకవర్గాల ప్రజలు నాయకులు సమిష్టి కృషితో ముందుకు వచ్చి ఆదోని జిల్లా సాధనలో భాగస్వాములు కావాలని జేఏసీ ద్వారా మీడియా ముఖంగా తెలియజేస్తున్నాం, 170వ రోజు రిలే నిరాహార దీక్షలో మేము సైతం అంటూ గ్లోబల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో విరప్ప అడ్వకేట్, పెద్ద ఈరన్న, యువరాజు, అర్జున్ రాజ్, చిన్న ఈరన్న ఆర్మీ, కూర్చోవడం జరిగింది ఈ కార్యక్రమంలో, జేఏసీ నాయకులు పగడాల కోదండ వైపి నాగరాజు, బండారి హనుమంతు, జిల్లా జేఏసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి, దాసరి గోవిందరాజులు, సుభాష్ చంద్రబోస్, ఐఎప్టియు కుమార్, రామాంజనేయులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాచి పట్టిపోయిన నీటి తొట్లు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 4:**

మీరేమో మినరల్ వాటర్, ఫిల్టర్ నీళ్లు తాగుతారు. మేము మాత్రం పాచి పట్టి పోయిన నీళ్లు తాగాలా! అంటూ మూగ జీవాలు అధికారులను ప్రశ్నిస్తున్నాయి. వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకుగాను నీటి వసతి ఉన్నచోట, నీటి తొట్లను నిర్మించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద బండి ఆత్మకూరు మండలంలో దాదాపు 30 నీటి తొట్లను నిర్మించారు. నీటి వసతి ఉన్న ప్రాంతాలలో ఈ తొట్లను నిర్మించి, నీటితో నింపి మూగజీవాలకు దాహర్తిని తీర్చాలని ఉద్దేశంతో తొట్ల నిర్మాణం జరిగింది. తొట్లనైతే నిర్మించారు కానీ, వాటి నిర్వహణలో మాత్రం అధికారులు గాలికి వదిలేశారు. కొన్ని గ్రామాలలో నీటి తొట్లను శుభ్రం చేయకపోవడం వల్ల, అవి పాచి పట్టిపోయి, మూగ జీవాలు తాగేందుకు కూడా పనికిరాకుండా ఉన్నాయి. నీటి తొట్లను ప్రతి రోజు శుభ్రం చేసి వాటి నిర్వహణ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాలు జారీచేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా ధిక్కరించే విధంగా కొందరు అధికారులు ప్రవర్తిస్తున్న తీరు విచారకరం.

# 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతులకు విస్తృత ప్రచారం

**ప్రతి ఒక్కరికీ యోగా క్లాసుల లింక్ షేర్ చేయాలని ఆదేశం.**

**రోజుకు ఆరు సెషన్లతో యోగా కార్యక్రమం.**

**పీజీఆర్ఎస్ వేదికల్లో ఆయుష్ మెడికల్ క్యాంపులు నిర్వహణ.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకుని 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతులకు విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా సంయుక్తంగా నిర్వహిస్తున్న 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతుల గురించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు సాధారణ ప్రజలకు ఈ తరగతుల లింక్‌ను విస్తృతంగా షేర్ చేసి, ఎక్కువ మంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే మొదటి 14 రోజుల లైవ్ యోగా సెషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6, 7, 8 గంటలకు మరియు సాయంత్రం 4 నుంచి 7 గంటల మధ్య మూడు సెషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో సెషన్ 45 నిమిషాల పాటు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని 'హాబిల్డ్ హెల్త్ టెక్' సంస్థతో కలిసి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాల్లో ఆయుష్ విభాగం ద్వారా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, సిద్ధ వంటి సంప్రదాయ వైద్య విధానాల ద్వారా ప్రజలకు చికిత్స అందించడంతో పాటు అవగాహన పెంచాలని సూచించారు. నంద్యాల పట్టణంలో ఈ వైద్య సేవలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కెమికల్ మందుల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించేందుకు సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికంగా కనిపిస్తున్న మెడ, నడుము, మోకాళ్ల నొప్పుల నివారణలో ఆయుర్వేద తైలాలు ప్రయోజనకరమని వివరించారు. కర్పూర తైలం, మహానారాయణ తైలం, పింద తైలం, సహచరాది తైలం వంటి ఔషధ తైలాల వినియోగంతో నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. వీటి వినియోగంతో పాటు యోగా సాధన చేయడం ద్వారా దీర్ఘకాలికంగా ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ఈ తైలాలు ప్రభుత్వ సరఫరా ద్వారా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.పీజీఆర్ఎస్ వేదికల్లో ఆయుష్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆయుష్ మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# అంగరంగ వైభోగంగా శ్రీ రామకృష్ణ విద్యాలయం –పూర్వ విద్యార్థుల సమ్మేళనం









**-పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక**

**నంద్యాల ప్రతినిధి. మే 04 (పల్లె వెలుగు ):**

శ్రీ రామకృష్ణ విద్యాలయం, నంద్యాల 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 160 మంది పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను మళ్లీ ఆస్వాదించారు.కార్యక్రమం ఉపాధ్యాయులకు సత్కారం, అనుభవాల పంచుకోలు, వినోదాత్మక ఆటలు, పాటలు, నృత్యాలతో కళకళలాడింది. ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సుదీర్ఘ ప్రసంగాలు కాకుండా ఆటపాటలతో నృత్యాలతో ఈ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించడం ఆహ్లాదంగా అనిపించింది.ప్రస్తుత సోషల్ మీడియా వేదికల ద్వారా పూర్వ విద్యార్థులు ముందే అనుసంధానమై ఉండటంతో ప్రత్యేక పరిచయాల కార్యక్రమం నిర్వహించలేదని నిర్వాహకులు తెలిపారు. ఈ విషయంలో వచ్చిన సూచనలను గౌరవంగా స్వీకరిస్తూ, భవిష్యత్తులో మరింత సమగ్రంగా కార్యక్రమాలను ప్రణాళిక చేయనున్నట్లు ఒక పూర్వ విద్యార్థి, నిర్వాహకులలో ఒకరైనటువంటి లయన్ రవి ప్రకాష్ పేర్కొన్నారు.ఈ సమ్మేళనం మా జీవితంలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. పాత స్నేహాలను మళ్లీ గుర్తు చేసుకునే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉంది," అని ఒక పూర్వ విద్యార్థి దుబాయ్ నుండి వచ్చిన ఆర్కిటెక్ట్ భాను ప్రకాష్, బెంగళూరు నుండి వచ్చిన బ్యాచ్ ౦౦౬ టాపర్ సంపత్ లు పేర్కొన్నారు.అందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది. ముఖ్యంగా నంద్యాల ప్రాంత పూర్వ విద్యార్థులు ధనుంజయ్, శివ రమేష్, సుబ్బయ్య, మురళి, చంద్ర మోహన్, రమణ, శ్రీను రమణా రెడ్డి తదితరులు చేసిన కృషి ప్రశంసనీయం," అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులు మరియు ఆర్థికంగా సహకరించిన అందరికీ పూర్వ విద్యార్థులు రైల్వే ఆఫీసర్ శైలేంద్ర, విద్యుత్ శాఖ అధికారి కృష్ణమూర్తి, నీటి పారుదల శాఖ అధికారి విజయ్ తదితరులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల చైర్మన్ నివర్తి మోహన్ కుమార్ మరియు విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, సుబ్బారెడ్డి, నరసింహ రావు, మల్లికార్జున శెట్టి , రామ్మూర్తి , సుబ్బరాయుడు ఇలాంటి సమ్మేళనాలు పూర్వ విద్యార్థుల మధ్య బంధాన్ని మరింతబలపరుస్తాయని,భవిష్యత్తులో కూడా ఇవి కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వివిధ నగరాల నుండి దేశాలనుండి దూర ప్రాంతాల నుండి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం, కుటుంబ సమేతంగా పెద్ద విశేషం.ఈ విశేషం పురస్కరించుకుని గత నెలలోనే పాఠశాలలో దాదాపు లక్షకు పైగా విలువైన ఫ్లోరింగ్, వాటర్ ట్యాంక్, పెయింటింగ్ తదితర మరమ్మతులు బ్యాచ్ తరపున చేపట్టడం జరిగింది.పూర్వ విద్యార్థులైన రఘునాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ ఇకమీదట పాఠశాల అభివృద్ధికి ఒక ప్రణాళిక తయారు చేసుకుని స్కూలు యాజమాన్యంతో చర్చించి, ఇతర పూర్వ విద్యార్థుల బ్యాచులతో కలిసి సంయుక్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# నేటినుంచి చౌడేశ్వరి దేవి తిరునాల ఉత్సవాలు ప్రారంభం









**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసిన గ్రామ పెద్దలు**

**13 ఏళ్ల తర్వాత తిరునాల మహోత్సవానికి శ్రీకారం**

**ఒకే ఆలయంలో కొలువైన అంకాలమ్మ, చౌడేశ్వరి దేవి**

**రంగులు విద్యుత్ దీపాలంకరణతో ఆలయాలు**

**సిరిమానోత్సవానికి సిద్ధంగా తేరు బండి**

**దొర్నిపాడు మే 4 పల్లె వెలుగు న్యూస్**

మండలకేంద్రం దొర్నిపాడులో చౌడేశ్వరిదేవితిరుణాల సంబరాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు గ్రామ పెద్దలు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. 4వ తేదీగంగ భవాని దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు యాదవ పెద్దలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతలకు పూజలు, అమ్మవారి ఎదుట రతి ముగ్గు, ఒంటికొమ్ము బోల్లేవుతో గ్రామోత్సవం, శ్రీకృష్ణ జనన కథ, షమీ వృక్ష యాగం, సిద్ధులు గ్రామ సందర్శన, యాదవుల పెద్దిరాజు కథ, పుట్ట బంగారం, పొంగు పాలయాగం, బొల్లేవు పొట్లాట,గంగా కాటమరాజు కథ పాలేటియాగం, బోనాలు, మద్ది మాను యాగం ఆవుల పందేరం దీవెన బండారు తదితర కార్యక్రమాలు ఉన్నాయని వారు తెలిపారు,5వ తేదిన శ్రీగణాదిపతి చౌడేశ్వరిదేవికి జ్యోతు ల కార్యక్రమం నిర్వహిస్తారు. 6న గంగా భవాని దేవిఉత్సవం 7న మహాంకాళి( అంకాలమ్మ దేవికి) బోనాలుసమర్పించిన పూజలు నిర్వహిస్తారు, 8న సిరి మానోత్సవము, అనంతరం13 ఏళ్ల తర్వాత శ్రీగణాధిపతి చౌడేశ్వరిదేవి. (జ్యోతి. శ్రీ మహంకాళి అంకాలమ్మ దేవి, శ్రీగంగా భవాని దేవి తిరునాల నిర్వహిస్తుండటంతో ఊరంతాచుట్టాలు. ఆడపడుచులతో కలకళ లాడుతోంది.

# ఎరువు దుకాణాల లైసెన్స్ సస్పెండ్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 4 :**



బండి ఆత్మకూరు మండలంలోని మూడు ఎరువుల దుకాణాలకు సంబంధించిన లైసెన్సును సస్పెండ్ చేశామని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో ఎరువుల అమ్మకాలు చేసిన బండి ఆత్మకూరులోని ఓంకారేశ్వర ఎరువుల దుకాణం, పార్నపల్లి గ్రామంలోని ప్రశాంతి ఫర్టిలైజర్స్, సంత జూటూరు గ్రామంలోని ఓంకారేశ్వర ఎరువుల లైసెన్సులను 15 రోజులపాటు సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. పంటలు లేని సమయంలో రైతులకు యూరియా డిఎపి తో పాటు ఇతర ఎరువులు అమ్మకాలు చేయకూడదని పేర్కొన్నారు. ముందస్తుగా నిల్వ ఉంచుకోవడానికి రైతులకు ఎరువులు అమ్మిన, పంట లేని సమయంలో లావాదేవీలు జరిపినా, సంబంధిత డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 క్లాస్ 35 ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలో ఎరువుల దుకాణదారులను వ్యవసాయ అధికారి ఈ మేరకు హెచ్చరించారు. రానున్న ఖరీఫ్ సీజన్ కు పుష్కలంగా ఎరువులు అందుబాటులో ఉంటాయని రైతులు ముందస్తుగా నిలువలను ఉంచుకోవద్దని వ్యవసాయ అధికారి సూచించారు. లైసెన్సులో సస్పెండ్ చేసిన దుకాణాలను ఏవో తనిఖీ చేసి నిలువ ఉన్న 7,91,000 స్టాకు అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ దుకాణాలలో నాలుగవ తేదీ నుండి 18వ తేదీ వరకు 15 రోజుల పాటు అన్ని రకాల ఎరువులకు సంబంధించిన అమ్మకాలను నిలుపుదల చేశామని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి







**బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి.**

**రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి అవసరం.**

**పీజీఆర్ఎస్‌కు 272 దరఖాస్తులు స్వీకరణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా సమస్యలను నిర్దిష్ట గడువు (ఎఫ్ ఎల్ ఏ)లోపే వేగంగా పరిష్కరించి, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారుల లాగిన్‌లలో ఉన్న అర్జీలను వెంటనే పరిశీలించి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 123 అర్జీలు ఓపెన్ చేయకుండా ఉన్నాయని పేర్కొంటూ, వాటిని తక్షణమే పరిష్కార దిశగా తీసుకెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో 280 రీఓపెన్ దరఖాస్తులు ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిధిలో రీఓపెన్ అయిన కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన కేసులు అధికంగా రీఓపెన్ అవుతున్నాయని, సంబంధిత అధికారులు సమగ్రంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 159 అర్జీల స్వీకరణ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు మొత్తం 159 అర్జీలు స్వీకరించగా, వాటిలో...గ్రామ/వార్డు సచివాలయ సేవలు 7, అడంగల్ సవరణలు 58, చుక్కల భూముల క్రమబద్ధీకరణ & 22-ఎ భూములు 18, అసైన్డ్ భూములు, ఆక్రమణలు 19, రెవెన్యూ కోర్టు/ఆర్ఓఆర్ సమస్యలు 21, సర్వే, రీ-సర్వే 32, దేవాదాయ, వక్ఫ్ భూములు 4 దరఖాస్తులందాయని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని వినతులు.

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతిని కలెక్టర్ కు సమర్పించారు. బండిఆత్మకూరు మండలం చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన పక్కీరు హుస్సేన్, సర్వే నం. 573/బి లోని 10 ఎకరాల భూమిని ఆన్‌లైన్ చేసి పాసుబుక్కులు మంజూరు చేయాలని కోరారు. నంద్యాల మండలం ఇందిరానగర్‌కు చెందిన సిరిగిరి వెంకట రమణబాబు, తన భూమి (సర్వే నం. 1359/1, 1.66 ఎకరాలు)కు దారి అడ్డుకుంటున్నారని, దారి చూపించాలని విజ్ఞప్తి చేశారు. మహానంది మండలం బిల్లాలాపురం గ్రామానికి చెందిన దందిబోయిన శివ, రీ-సర్వే తర్వాత తన భూమి (సర్వే నం. 78, 1.25 సెంట్లు)పై ఇతరుల పేర్లు నమోదయ్యాయని, రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

# కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులపై అవగాహన గ్రామసభ



**హోళగుంద పల్లె వెలుగు మే 04**

స్థానిక రైతు సేవా కేంద్రం 4 పరిధిలో కౌలు రైతులకు పంట సాగుదారు హక్కుల కార్డు (సిసిఆర్సి) పై అవగాహన కల్పిస్తూ సోమవారం గ్రామసభ నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ తెలిపారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో కౌలుకు పొలాలు తీసుకుని పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా సిసిఆర్సికార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలు, ఎరువులు, పంటలకు గిట్టుబాటు ధర, పంటభీమా, నష్టపరిహారం వంటి పలు ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రైతులు సిసిఆర్సి కార్డు పొందితే "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ప్రయోజనాలు కూడా అందుతాయని వివరించారు. అలాగే అకాల వర్షాలు లేదా కరువు కారణంగా పంటలు నష్టపోయినప్పుడు కౌలు రైతులకు నష్టపరిహారం అందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్డు 11 నెలల పాటు చెల్లుబాటు అవుతుందని, గడువు పూర్తయ్యాక పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. కార్డు కోసం భూయజమాని ఒప్పంద పత్రం, పొలానికి సంబంధించిన సర్వే నెంబర్, మొబైల్ నంబర్‌తో సమీప రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విరూపాక్షి, రైతు సేవ కేంద్రం సిబ్బంది శివకృష్ణ, రాజు నాయిక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మే నెలంతా విద్యార్థులకు స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపులు

**8 నుంచి 16 ఏళ్ల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా శిక్షణ.**

**జిల్లాలోని పలు కేంద్రాల్లో విభిన్న క్రీడల్లో కోచింగ్.**

**శిక్షణకు హాజరయ్యే వారికి డైట్, స్నాక్స్ సదుపాయం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలోని విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 8 నుంచి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నంద్యాల స్పోర్ట్స్ కాంప్లెక్స్, రామకృష్ణ డిగ్రీ కళాశాల, టెక్కి మున్సిపల్ హైస్కూల్‌తో పాటు అన్ని మండల కేంద్రాల్లో వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బాక్సింగ్, ఖో-ఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు కోచింగ్ నిర్వహిస్తారని చెప్పారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు చిక్కీ, స్నాక్స్, ఎనర్జీ డ్రింక్స్ అందించబడతాయని, ప్రతి క్రీడాకారుడికి డైట్ ఛార్జీలుగా రోజుకు రూ.10 ఇవ్వబడుతుందని తెలిపారు. కోచింగ్ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం ప్రతి కేంద్రానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నిధులను క్రీడా సామగ్రి కొనుగోలు, కోచ్‌ల గౌరవ వేతనాలు మరియు ఇతర ఖర్చులకు వినియోగించాల్సిందిగా సూచించారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నంబర్లను సక్రమంగా సేకరించి ఆర్టిజిఎస్ కు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మరియు హాస్టల్ వార్డెన్లతో సమన్వయం చేసుకుని ఎక్కువ మంది విద్యార్థులు ఈ శిబిరాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన శిక్షణ అందేలా కోచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమం చివరలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను విడుదల చేశారు.

## మద్దిలేరు వంతెనకు మోక్షం ఎప్పుడో



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మే 4 :**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామం నుండి భీమవరం కు వెళ్లే దారి మధ్యలో ఉన్న మద్దిలేరు వాగు వంతెనకు మోక్షం ఎప్పుడోనని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొందరు ఫిర్యాదు చేశారు. మద్దిలేటి వాగు వంతెన ఏడు సంవత్సరాల కాలం నుండి శిథిలం కావడంతో రైతులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లో ధాన్యం తోలుకోవాలంటే నరకయాతన పడుతున్నామని రైతుల పేర్కొంటున్నారు. వర్షాల కారణంగా వంతెన పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారిందని పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని గతంలో పి జి ఆర్ఎస్ కార్యక్రమం జరిగినప్పుడు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి శిథిలమైన మద్దిలేరు వంతెన స్థానంలో నూతన వంతెనను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని రైతుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామ్యకం

**చిత్తూరు, అనంతపురంలో జరిగిన సంఘటనలు చాలా బాధాకరం..**
**జర్నలిస్టుల రక్షణ చట్టం పగడ్బందీగా అమలు చేయాలి..**
**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్..**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



జర్నలిస్టులపై దాడులు ఆ ప్రజాస్వామ్యానికి నిదర్శనం అని, రాష్ట్రంలో జర్న లిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం రాజకుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి అనక, పగలనకా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా వి.కోట కేంద్రంలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా వేటకొడవాళ్ళతో హత్యచేయడం బాధాకర విషయం అన్నారు. అలాగే అనంతపురం జిల్లాలో మనం పత్రిక విలేకరి ని గీతం కళాశాల యాజమాన్యం కాళ్లు ముక్కించుకోవడం సిగ్గుచేటు అన్నారు. నిబద్ధతతో నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టులను అభినందించాల్సింది మరిచి హత్యలు చేయడం, మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టులు తప్పుడు వార్తలు పత్రికల్లో రాశారని అనుమానం వచ్చినప్పుడు కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి వారికి ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## భాజపా విజయ ఢంకా –ఎంపీటీసీ భగవాన్

**నంద్యాల ప్రతినిధి. మే 04 (పల్లె వెలుగు ) :**



ఐదు రాష్ట్రాలలో ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రలలో అఖండ విజయం సాదిగించింది అని ఎంపీటీసీ భగవాన్ యాదవ్ ఆనందాన్ని వ్యక్త పరిచారు. మరి ముక్యంగా బెంగాల్ గెలుపు ఒక చారిత్రాత్మక విజయం.ప్రజా క్షేత్రం లో గెలిచిన బీజేపీ అభ్యర్థులకు ఓటువేసిన ఓటరు మహాశాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# భాజపా ‘విజయ’దుందుభి –కర్నూలులో కమల శ్రేణుల కదం తొక్కు





**ఐదు రాష్ట్రాల ఫలితాలతో పులకించిన కల్లూరు.. బాణసంచా మోత, మిఠాయిల పంపిణీ!**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**


దేశ రాజకీయ యవనికపై భారతీయ జనతా పార్టీ మరోసారి తన తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాజపా ప్రభంజనం సృష్టించడంతో కర్నూలు జిల్లాలో పండుగ వాతావరణం నెలకొంది. సోమవారం సాయంత్రం కల్లూరు మండలం ప్రధాన కూడలి వద్ద భాజపా శ్రేణులు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. బాణసంచా పేలుళ్లు, మోదీ నినాదాలతో కల్లూరు వీధులు మార్మోగాయి. బెంగాల్ కోటపై కాషాయ జెండా.. దక్షిణాది టార్గెట్‌గా నెక్ట్స్ ఆపరేషన్! ఈ విజయోత్సవ సభలో పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రత్యర్థులపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో 205 స్థానాల భారీ మెజారిటీతో మమతా కోటను బద్దలు కొట్టి, అధికారాన్ని కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. అస్సాంలో హ్యాట్రిక్ విజయం, పుదుచ్చేరిలో వరుసగా రెండోసారి అధికారం చేపట్టడం ప్రధాని మోదీ నాయకత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతున్నారనడానికి నిదర్శనమన్నారు. “ఇది ఆరంభం మాత్రమే.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లోనూ భాజపా జైత్రయాత్ర కొనసాగుతుంది.. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు“ అని ధీమా వ్యక్తం చేశారు. ఉత్సాహంగా పాల్గొన్న నేతలు: ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన ముఖ్య నాయకుల జాబితా: రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఎస్. నాగరాజు యాదవ్, కన్వీనర్ ముద్దిగట్టి రెడ్డిపాల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు తాశంత్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రమణి యాదవ్, కిసాన్ మోర్చా నేత ప్రవీణ్ ఆచారి పాల్గొన్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు రవి శేఖర్, మోహన్ రావు, ఓబీసీ మండల అధ్యక్షులు వన్నె యాదవ్, శేఖర్ చారి, ఓబీసీ నేతలు భాస్కర్, విశ్వం, ఓబీసీ మోర్చా నాయకులు డి. చంద్రశేఖర్, తిరుపతి, రవికుమార్, మధుసూదన్ రావు హాజరయ్యారు. కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఆచారి, నాగభూషణం, పి. వెంకటేశ్వర రెడ్డి తదితర నాయకులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొని విజయ సంబరాల్లో పాలుపంచుకున్నారు.

# జలధార –జలహారతి పనులకు వేగం పెంచాలి

**మంజూరైన పనులన్నీ క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలో అమలవుతున్న జలధార – జలహారతి కార్యక్రమ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సంబంధిత అధికారులతో కార్యక్రమ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార – జలహారతి కార్యక్రమ అమలులో వేగం పెంచడంతో పాటు, ప్రతి పని క్షేత్రస్థాయిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1952 పనులు మంజూరు కాగా, వాటిలో ప్రస్తుతం 1231 పనులు గ్రౌండింగ్ దశలో ఉన్నాయని తెలిపారు. ‘అదర్స్’ కేటగిరీలో సుమారు 400 పనులు యాప్‌లో సరిగా ప్రతిబింబించడం లేదని, ఆ సాంకేతిక సమస్య పరిష్కారమైతే గ్రౌండింగ్‌లో ఉన్న పనుల సంఖ్య 1600 దాటుతుందని వివరించారు. పెండింగ్లో ఉన్న పనులను కూడా తక్షణమే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. స్ట్రక్చర్ ప్లాన్లలో 90 శాతం పూర్తవగా, విలేజ్ ప్లాన్లు 73 శాతం మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని 330 చెరువులు, 191 గ్రామాలకు సంబంధించిన ట్యాంక్ ప్లాన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఇంకా సుమారు 2,500 స్ట్రక్చర్లను పరిశీలించాల్సి ఉందని, అవి పూర్తయిన తర్వాతే విలేజ్ ప్లాన్లు అప్లోడ్ అవుతాయని స్పష్టం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమయానికి కేటాయించిన ప్రతి పని క్షేత్రస్థాయిలో అమలు కావాలని, సంబంధిత అధికారులు గ్రామస్థాయికి వెళ్లి ఫోటోలు, జియో కోఆర్డినేట్లు సేకరించి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొలిమిగుండ్ల మండలం హనుమంతుగుండం చెరువు పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 18 కిలోమీటర్ల కాలువ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అందులో 14.5 కిలోమీటర్లకు అనుమతులు లభించగా, మిగిలిన 3.5 కిలోమీటర్ల పనులకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలు చేయలేని పనులకు స్వచ్ఛంద మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. చెరువులు, కాలువల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని, ఒక ప్రాంతంలో విజయం సాధిస్తే మిగిలిన 27 చెరువుల గొలుసుకట్టు పనులకు కూడా ఇది ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోడీ పాలన పై నమ్మకం -మూడు రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం

**- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి.**

**బండి ఆత్మకూరు. పల్లె వెలుగుమే 4 :**

దేశంలో జరిగిన ఐదు రాష్ట్రల ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతాపార్టీ మూడు రాష్ట్రలలో ఘన విజయం సాధించడం నరేంద్ర మోదీ పాలన మీద ప్రజలకు ఉన్న నమ్మకమే నేటి ఎన్నికల ఫలితాలు బిజెపి ఘన విజయానికి నిదర్శనం అని బిజెపి కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజ్జం సుబ్బారెడ్డి మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్రంలో మమతా బెనర్జీ పాలనలో అత్యాచారానికి గురైన సాధారణ కుటుంబానికి చెందిన యువతి అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనకు చలించిన నరేంద్ర మోడీ ప్రాణాలు కోల్పోయిన యువతి తల్లికి అసెంబ్లీ బిజెపి సీటు కేటాయించి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన మహిళను ఎమ్మెల్యే గా గెలిపించిన ఘనత నరేంద్ర మోడీ దని అన్నారు. భారతదేశ చరిత్రలో 2000 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి తో మొదలైన బిజెపి హవా నేటి నరేంద్ర మోడీ పరిపాలన వరకు అంచలంచెలుగా బిజెపి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మమతా బెనర్జీ అధికారం అడ్డుపెట్టుకొని నియంత పాలన కొనసాగించడంతో పాటు ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చెయ్యడంతో, బెంగాల్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించాలంటే, నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడమే సరైన నిర్ణయం అని భావించి అధికారం కట్టబెట్టారని బిజ్జం అన్నారు. ఈ సందర్భంగా ఘన విజయం అందించిన మూడు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో భారతదేశంలో బిజెపి శాశ్వత పార్టీగా పరిపాలన కొనసాగించడం ఖాయమని అన్నారు. రాష్ట్రల అభివృద్ధి జరగాలన్న, ఉద్యోగ ఉపాధి, పరిశ్రమలు, ఆర్థికాభివృద్ధి, దేశం పురోగతి చెందాలన్న కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి పరిపాలన కొనసాగించాల్సిన అవసరాన్ని మూడు రాష్ట్రల ప్రజలు గమనించారని, అందుకే బిజెపి ఘన విజయానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. భవిష్యత్తులో బిజెపి మరింత బలపడే దిశగా పయనిస్తుందని, గత రెండు నెలల క్రితం ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ దేశాలలో నెలకొన్న యుద్ధ వాతావరణం పరిస్థితులలో ఇతర దేశాలు ఆర్థిక అసమానతలకు, పెట్రోల్, డీజల్, గ్యాస్ వంటి నిత్యావసర ఇంధనముల కొరతతో విలవిలాడినప్పటికీ, మనదేశానికి ఎలాంటి ఇంధన కొరత లేకుండా సరఫరా చేయించిన ఘనత నరేంద్ర మోదీకే దక్కింది అని అన్నారు. ప్రపంచంలో భారతదేశ శక్తిని నలుమూలలకు చాటిన ఘనత కూడా నరేంద్ర మోడీదే అని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి పట్టణ నగర స్థాయి వరకు నేటి అత్యాధునిక సాంకేతిక రంగాలలో పేద వర్గాల మహిళలనుండి ధనిక వర్గాల వరకు సమాంతర అభివృద్ధి జరుగుతుందంటే అది నరేంద్ర మోడీ ఆలోచన విధానంతోనే సాధ్యమని అన్నారు. భవిష్యత్తులో దేశ పురోగతి బిజెపికే సాధ్యమని బిజ్జం సుబ్బారెడ్డి పేర్కొన్నారు.



# గోధుమల ధర తగ్గినా దిగిరాని పిండి ధర

**అమ్మబోతే అడవి కొనబోతే కొరివి**

**లాభాలు దండుకుంటున్న దళారులు, బ్రాండెడ్ కంపెనీలు**

**చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**పల్లె వెలుగు మే 04**

గోధుమల ధర తగ్గితే ఏమవుతుంది సహజంగానే గోధుమ పిండి ధర కూడా తగ్గుతుంది. తద్వారా ప్రజలకు ఊరట లభిస్తుంది. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా గోధుమల ధరలు తగ్గినప్పటికీ దాని ప్రభావం ఎక్కడా కన్పించడం లేదు. రైతులు గోధుమలను కనీస మద్దతు ధర (ఎంఎస్పి) కంటే తక్కువకే అమ్ముకోవాల్సి వస్తున్నప్పటికీ మార్కెట్‌లో గోధుమ పిండి, బ్రెడ్ ధరలు మాత్రం దిగిరావడం లేదు. ఈ పరస్పర విరుద్ధ పరిస్థితికి కారణమేమిటి?. ఎందుకీ అంతరం వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చెబుతున్న దాని ప్రకారం ఇటీవలి కాలంలో గోధుమల ధరలు గణనీయంగా పడిపోయాయి. ఈ నెలలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలోని హోల్‌సేల్ మండీల్లో కిలో గోధుమల ధర రూ.23 నుంచి రూ.25 మధ్య నడుస్తోంది. చాలా వరకూ కిలో ధర రూ.25.85 పలికినప్పటికీ అది ఎంఎస్పీ కంటే తక్కువగానే ఉంది. గత సంవత్సరం నరేంద్ర మోడీ ప్రభుత్వం గోధుమల కనీస మద్దతు ధరను క్వింటాలుకు రూ.160 పెంచి రూ.2,585గా నిర్ణయించింది. 2024-25లో ఇది రూ.2,425గా ఉంది. గోధుమల ధర తగ్గినప్పుడు సహజంగానే పిండి ధర కూడా తగ్గాలి. కానీ మన దేశంలో అలా జరగడం లేదు. దేశవ్యాప్తంగా రిటైల్ మార్కెట్‌లో కిలో గోధుమ పిండి ధర రూ.36 నుంచి రూ.40 మధ్య పలుకుతోంది. బ్రాండెడ్ ఉత్పత్తుల విషయానికి వస్తే కిలో ధర రూ.40 నుంచి రూ.50 మధ్య నడుస్తోంది. అంతకంటే ఎక్కువ వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. దళారీ వ్యవస్థే కారణం. ఇలా ఎందుకు జరుగుతోంది? ఇది రైతుకు నష్టమా లేక వినియోగదారుడికి లాభమా లేక వినియోగదారుడి పేరుతో వేరెవరైనా లాభాలు గడిస్తున్నారా అన్నదే ఇక్కడ ప్రశ్న. మధ్యవర్తుల వ్యవస్థ వేళ్లూనుకుపోయిందని, దీనంతటికీ కారణం అదేనని ఇండియా టుడే అనుబంధ డిజిటల్ పోర్టల్ కిసాన్‌తక్‌కు చెందిన వ్యవసాయ నిపుణుడు ఓం ప్రకాష్ తెలిపారు. కుటుంబం కడుపు నింపే రొట్టె చౌకగా దొరుకుతుందన్న ఆశ అడియాసే అవుతోందని ఆయన చెప్పారుగోధుమల ధర తగ్గడానికి, పిండి ధర పెరగడానికి మధ్య ఉన్న అంతరం సరఫరా వ్యవస్థలోని నిర్మాణాత్మక అసమతుల్యతను బయటపెడుతోంది. మండీ నుంచి



మిల్లుకు, అక్కడి నుంచి మార్కెట్‌కు చేరే క్రమంలో గోధుమలు మిల్లింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, రవాణా, రిటైల్ పంపిణీ వంటి ప్రక్రియలను దాటాల్సి ఉంటుంది. ప్రతి దశలోనూ ఖర్చులు పెరుగుతుంటాయి. కానీ అంతకంటే ముఖ్యంగా లాభాల మార్జిన్ కూడా పెరుగుతుంది. ముడి సరుకు ధర తగ్గినప్పుడు లాభాల మార్జిన్లు సర్దుబాటు కావు. బ్రాండెడ్ కంపెనీల పెత్తనం. గోధుమ పిండి ధర పెరిగినప్పుడు మిల్లు యజమానులు, కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారుల నెత్తిన వేస్తాయి. కానీ పిండి ధర తగ్గినప్పుడు ధరలను తగ్గించడంలో మీనమేషాలు లెక్కిస్తారు. లాభాల మార్జిన్‌ను కాపాడుకోవడానికి, వీలైతే దానిని మరింతగా పెంచుకోవడానికి వీలుగా వారు ఇలా వ్యవహరిస్తుంటారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓం ప్రకాష్ సమాధానమిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయి' అని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. అయితే ఈ మద్దతు అనేది రాష్ట్రాలన్నింటిలో ఒకేలా ఉండదు. ఫలితంగా అన్నదాతలు తమ పంటను తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ధరలు తగ్గినా వినియోగదారునికి కలిగే ప్రయోజనం స్వల్పమే. సేకరణ బలహీనంగా ఉన్నప్పుడు రైతులు అయిన కాడికి తమ పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో రొట్టెల తయారీకి ఉపయోగించే గోధుమ పిండి కోసం వినియోగదారులు గరిష్ట ధరలు చెల్లిస్తూనే ఉన్నారు.గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓం ప్రకాష్ సమాధానమిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయి' అని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలలో గోధుమల సేకరణ ఎక్కువగా జరుగుతుంది. అక్కడి ధరలు ఎంఎస్పీకి చేరువగా ఉంటాయి. గోధుమల సేకరణ పరిమితంగా ఉండే రాష్ట్రాలలో మాత్రం ధరలు పడిపోతుంటాయి. ఈ అసమానత రైతులు సంపాదించే దానికి, వినియోగదారుడు చెల్లించే దానికి మధ్య అంతరాన్ని మరింతగా పెంచుతోంది. మార్కెట్ నియంత్రణ సంస్థలు కానీ, ప్రభుత్వం కానీ ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో ధరల పర్యవేక్షణ విభాగం ఉంటుంది. అయితే అది కేవలం సమాచారాన్ని సేకరిస్తోందా లేక అడ్డూ అదుపూ లేని ధరలను నియంత్రిస్తోందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. గోధుమల ధర తగ్గితే రైతుకు గిట్టుబాటు ధర లభించదు. వినియోగదారుడికీ ఉపశమనం కలగదు. మరి ప్రయోజనం పొందేది ఎవరు? మధ్యలో ఉన్న కొద్ది మంది మాత్రమే.

# తగ్గేదెలే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మున్సిపల్ టీచర్ల వినూత్న ఆలోచన

**ఆదోని (కర్నూలు) : పల్లె వెలుగు మే 04**

ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్ స్కూళ్ళు కు దీటుగా పదవ తరగతి ఫలితాలు వెలువడ్డాయని ఉపాధ్యాయులు హర్షాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఆదోనిలో తొలిసారిగా మున్సిపల్ హైస్కూల్ విద్యార్థుల ఫ్లెక్సీల ఏర్పాటు పదో తరగతి టాపర్ల ఫోటోలతో పట్టణంలో బ్యానర్లు దర్శనమిచ్చాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చేసిన ఈ వినూత్న ఆలోచనపై ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఆదోని పట్టణ విద్యా రంగంలో ఒక వినూత్న మార్పు చోటుచేసుకుందని ఉపాధ్యాయులు అంటున్నారు. సాధారణంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే తమ విద్యార్థుల ఫలితాలను భారీ ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేసుకుంటాయి. కానీ, అందుకు భిన్నంగా అదోనిలోని ఆర్.ఆర్. లేబర్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.రవి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల చరిత్రలో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన తమ పాఠశాల విద్యార్థుల ఫోటోలు, మార్కులతో కూడిన భారీ ఫ్లెక్సీలను పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. ఇలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాలను ప్రచార చిత్రాల ద్వారా పబ్లిక్ లో ప్రదర్శించడం అదోనిలో ఇదే మొట్టమొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచేలా పట్టణంలోనే లేబర్ కాలనీ క్రాంతి నగర్ ప్రధాన రోడ్లలో లక్షల రూపాయలను ఏర్పాటు చేసి ప్రచారం కల్పిస్తున్నారు ఉపాధ్యాయులు. వారు తీసుకున్న ఈ నిర్ణయంపై పట్టణ ప్రజలు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ప్రతి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఇలాగే ఆలోచించి, ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్యను ప్రజల్లోకి తీసుకెళ్తే.. లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాలను ప్రచార చిత్రాల ద్వారా పబ్లిక్ లో ప్రదర్శించడం అదోనిలో ఇదే మొట్టమొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచేలా పట్టణంలోనే లేబర్ కాలనీ క్రాంతి నగర్ ప్రధాన రోడ్లలో లక్షల రూపాయలను ఏర్పాటు చేసి ప్రచారం కల్పిస్తున్నారు ఉపాధ్యాయులు. వారు తీసుకున్న ఈ నిర్ణయంపై పట్టణ లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాలను ప్రచార చిత్రాల ద్వారా పబ్లిక్ లో ప్రదర్శించడం




అదోనిలో ఇదే మొట్టమొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచేలా పట్టణంలోనే లేబర్ కాలనీ క్రాంతి నగర్ ప్రధాన రోడ్లలో లక్షల రూపాయలను ఏర్పాటు చేసి ప్రచారం కల్పిస్తున్నారు ఉపాధ్యాయులు. వారు తీసుకున్న ఈ నిర్ణయంపై పట్టణ లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాలను ప్రచార చిత్రాల ద్వారా పబ్లిక్ లో ప్రదర్శించడం అదోనిలో ఇదే మొట్టమొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచేలా పట్టణంలోనే లేబర్ కాలనీ క్రాంతి నగర్ ప్రధాన రోడ్లలో లక్షల రూపాయలను ఏర్పాటు చేసి ప్రచారం కల్పిస్తున్నారు ఉపాధ్యాయులు. వారు తీసుకున్న ఈ నిర్ణయంపై పట్టణ లా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజయాలను ప్రచార చిత్రాల ద్వారా పబ్లిక్ లో ప్రదర్శించడం అదోనిలో ఇదే మొట్టమొదటిసారి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచేలా పట్టణంలోనే వారు తీసుకున్న ఈ నిర్ణయంపై పట్టణ పేద విద్యార్థులకు మరింత మేలు జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని" ప్రజలు ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నారు.

# రహదారులపై మొక్కజొన్న ఆరబెడితే చర్యలు: ఎస్సై



**మహానంది, పల్లె వెలుగు**

రహదారులపై మొక్కజొన్న తదితర పంట ఉత్పత్తులను ఆరబెడితే చర్యలు తప్పవని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం మహానంది- బోయలకుంట్ల రహదారిలో మొక్కజొన్న ఆరబెట్టిన రైతులతో మాట్లాడారు.. నిత్యం అధిక సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు అన్నారు. రహదారిపైనే మొక్కజొన్న, ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. రైతులు గమనించి, సహకరించాలని కోరారు. సాధ్యమైనంతవరకు తమ పంటలను పొలాల్లోనే ఆరబెట్టుకోవాలని సూచించారు.

# విలేకరి పై దాడిని వ్యతిరేకిస్తూ. పామిడి జర్నలిస్టుల నిరసన



**పామిడి (అనంత పురం) : పల్లె వెలుగు మే 04**

మనం విలేకరిపై దాడిని వ్యతిరేకిస్తూ. సోమవారం ఉదయం పామిడి విలేకరులు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దారు షర్మిలకు వినతిపత్నాన్ని అందజేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ లు రాఘవేంద్రప్ప, రవి కు ఫిర్యాదుపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులు మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమాజానికి మంచిది కాదన్నారు. వార్త రాసినందుకు విలేకరి ఇంటికి వెళ్లి దాడి చేయడమే కాకుండా బలవంతంగా కాళ్లు మొక్కించుకున్నట్లు వీడియోలో స్పష్టంగా ఉందన్నారు. ఈ ఘటనపై జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి అన్నారు. వార్తపై అభ్యంతరాలు ఉంటే చట్టపరంగా వెళ్లాలని భౌతిక దాడులు చేయడం దుర్మార్గమని ఇలాంటి చర్యలను విలేకరులుగా తాము ఖండిస్తున్నామన్నారు. నిజాయితీగా పనిచేస్తూ విధులు నిర్వహిస్తున్న విలేకరిపై ఇలాంటి దాడులు మంచి పద్దతి కాదని చెప్పారు. విలేకరిపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పాత్రికేయుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు కృష్ణారావు,దేవరపల్లి గోపాల్, భీమ, మురళి, మల్లికార్జున, శ్రీధర్, కాలాపురం నాగరాజు, సుబ్బు, నాగరాజు, నరేష్, మహమ్మద్ రఫీ,శీన, శివ, కిరణ్, అబ్రహం, సాయి, కమ్మిరెడ్డి, కృష్ణ, కుల్లాయి, వీర, తదితరులు ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించాలి

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి**

**ఎమ్మిగనూరులో దళిత క్రైస్తవుల సదస్సు**

**ఎమ్మిగనూరు : పల్లె వెలుగు మే 04**



క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సి హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఈ తీర్పును పునఃసమీక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని శ్రీరాజేశ్వరి హోటల్ ఫంక్షన్ హాలులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం దళిత క్రైస్తవుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన సామాజిక పరిస్థితులు మారలేదని, హోదా, గౌరవం కూడా పెరగలేదని అన్నారు. ఎస్సిలకు మతం మారే స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 25లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.

# యర్రబల్లి ఎత్తిపోతల పనులకు బ్రేక్

**విజిలెన్స్ పేరుతో కోల్డ్‌స్టోరేజీలోకి**

**ప్రభుత్వానికి పట్టని యురేనియం నిర్వాసితుల గోడు**

**కడప ప్రతినిధి : పల్లె వెలుగు మే 4**



కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని యర్రబల్లి–చిత్రావతి (యుసిఐఎల్) ఎత్తిపోతల పనులకు గ్రహణం పట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి సర్కారు పైప్‌లైన్ పనులపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం, బిల్లుల చెల్లింపులు నిలిపేయడంతో పనులు నిలిచిపోయాయి. దీనిపై తదుపరి ఎటువంటి చర్యలూ తీసుకోకుండా యురేనియం నిర్వాసిత గ్రామాల గోడును గాలికి వదిలేసింది. దీనికి తోడు భూ సేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. 2007 నవంబర్‌లో వేముల మండలం ఎం.తుమ్మలపల్లి సమీపంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కంపెనీ ఏర్పడింది. ఈ కంపెనీ చేపట్టిన తవ్వకాల కారణంగా వేముల మండలంలోని కనంపల్లి, వేల్పుల, కనంకిందకొట్టాల, భూమయ్యగారిపల్లి, తుమ్మలపల్లి, మబ్బుచింతలపల్లి, రాచకుంటపల్లి గ్రామాల్లోని తాగునీరు కలుషితం కావడంతో అంతుబట్టని చర్మ, ఇతర ప్రాణాంతక వ్యాధులు వచ్చాయి. దీంతో బాధితులు పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి యర్రబల్లి–గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతల ద్వారా రెండు టిఎంసిల తాగునీటిని సరఫరా చేయాలని నిర్ణయించింది. 2021 జనవరిలో రూ.852 కోట్లతో 48.36 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులకు టెండర్లు పిలిచింది. 17 శాతం లెస్‌తో ఎంఆర్‌కెఆర్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టు దక్కించుకుంది. 2024 నవంబర్ వరకు సుమారు 11 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులు చేసింది. 33.37 శాతం పనులు చేసింది. 2024 జూన్‌లో పనుల మందకొడితనం, రూ.230 కోట్ల బిల్లులు చెల్లించకపోవడం, 2025 మార్చిలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో కాంట్రాక్టు సంస్థ తాత్కాలికంగా పనులను నిలిపేసింది. అడ్డంకిగా మారిన భూ సమస్య. యర్రబల్లి–గిడ్డంగివారిపల్లి ఎత్తిపోతలకు భూసేకరణ సమస్య అడ్డంకిగా మారింది. లింగాల నుంచి వేముల మండలం వరకు 482 ఎకరాలను సేకరించాల్సి ఉంది. 150.42 ఎకరాలు అటవీ భూములు కావడంతో అడ్డంకులు ఏర్పడ్డాయి. లింగాల, వేముల మండలాలకు చెందిన రైతులు 130 ఎకరాలు ఇవ్వడానికి నిరాకరించడంతో పనుల్లో స్తబ్దత నెలకొంది. పైప్‌లైన్ 29వ కిలోమీటరు వద్ద ఎనిమిది చెరువులకు 0.8 టిఎంసిల నీటిని మళ్లించాల్సి ఉంది. ఎగువపల్లి, దిగువపల్లి, మురారిచింతల, అంబకంపల్లి, యర్రబల్లి, గంగమ్మకుంట చెరువులతోపాటు కోమన్నూతలవాగుకు నీటిని విడుదల చేస్తే ఫలితంగా 15 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. ఇక్కడి నుంచి ప్రధాన పైప్‌లైన్‌కు అనుసంధానించడం ద్వారా 29 కిలోమీటరు నుంచి 48.36 కిలోమీటర్ల మధ్య గల గిడ్డంగివారిపల్లి రిజర్వాయర్‌ను 1.2 టిఎంసిలను నింపాల్సి ఉంది. ఇక్కడ పది వేల ఎకరాల ఆయకట్టు డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులోకి రానుంది. మొత్తంగా 25 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాగులో రానుంది. పైప్‌లైన్ పనులను పునరుద్ధరించాలి : ఎస్.మోహన్‌బాబు, కణంపల్లి. వేముల, కడప జిల్లా. యురేనియం నిర్వాసితులకు శుద్ధజలాన్ని సరఫరా చేయడంతో పాటు పునరావాసం కల్పించాలి. యర్రబల్లి పైప్‌లైన్ పనులు ఆగిపోవడం దురదృష్టకరం. దశాబ్దాలుగా పోరాడుతూనే ఉన్నాం. పట్టించుకునేనాథుడే కరువయ్యారు. శుద్ధజలాన్ని సరఫరా చేయాలి : పాలెం శ్రీరాములు, కణంకిందకొట్టాల, కడప జిల్లా. యుసిఐఎల్ పరిధిలోని యురేనియం ప్రభావిత గ్రామానికి శుద్ధజలాన్ని అందించాలి. ఇప్పటికే గాలి, నీరు, భూములు కలుషితమయ్యాయి. మనుషులు మొదలుకుని పశువుల సహా జీవులన్నింటికీ ఇబ్బందులు తప్పడం లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎర్రబల్లి పైప్‌లైన్ పనులను పునరుద్ధరించాలి. పనుల నిలుపుదల వాస్తవమే : ఎం.కొండారెడ్డి, జిఎన్‌ఎస్‌ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్, కడప. చిత్రావతి–యర్రబల్లి ఎతిపోతల పథకం పనులు నిలిచిపోయిన మాట వాస్తవమే. గతేడాది విజిలెన్స్ విచారణ చేపట్టడం, బిల్లుల చెల్లింపుల నిలిపివేత కారణంగా పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తాం.

# అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పిజిఆర్‌యస్‌కు 16 ఫిర్యాదుల వెల్లువ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఇంచార్జీ మేనేజర్ జునైద్, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీపై విచారణ బుట్టదాఖలేనా

**నాడు కస్సుబుస్సుమన్న స్పీకర్ అయ్యన్న నోట మాటేది**

**రెండేళ్లు కావస్తున్నా అడుగు ముందుకేయని శాసనసభా సంఘం**

**గ్రేటర్ విశాఖ బ్యూరో : పల్లె వెలుగు మే 4**



‘విశాఖ డెయిరీ అవినీతి, అక్రమాల ఫైలును మూసేసినట్టేనా? విశాఖ డెయిరీ చైర్మన్‌కు ఆడారి ఆనంద్‌కుమార్‌కు క్లీన్ చిట్ ఇచ్చేసినట్టేనా?’ అంటూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పాడి రైతుల్లో తాజాగా టిడిపి కూటమి పాలన తీరుపై చర్చ జరుగుతోంది. విచారణకు శాసనసభా సంఘం ఏర్పాటు చేసి రెండేళ్లు కావస్తున్నా అడుగు ముందుకు పడకపోవడం విమర్శలకు తావిస్తోంది. రైతుల పేరుతో రూ.కోట్లు కొల్లగొట్టి సొంత ఖాతాలకు మళ్లించినట్లు వచ్చిన అభియోగాలపై విశాఖకు చెందిన ప్రస్తుత బిజెపి నాయకుడు (2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి) ఆడారి ఆనంద్‌కుమార్‌పై రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన శాసనసభా సంఘాన్ని వేసింది. నర్సీపట్నం టిడిపి ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో విశాఖ డెయిరీపై అవినీతి ఆరోపణలు అప్పట్లో చేశారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ అనేక మంది రాజకీయ నాయకులు, కార్పొరేట్లు ఆర్థిక నేరాలకు పాల్పడి ఆ తర్వాత బిజెపిలో చేరుతున్నారు. అనంతరం వారిపై విచారణ అక్కడితో ఆగిపోతోంది. ఎటువంటి చర్యలూ ఉండడం లేదు. విశాఖ డెయిరీ విషయంలోనూ ఇదే జరిగిందని పరిశీలకులు అంటున్నారు. సభాసంఘం ఏర్పాటు తర్వాత ఆనంద్‌కుమార్ వైసిపిని వీడి బిజెపిలో చేరారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామిగా ఉన్నందున, ఆనంద్‌కుమార్‌పై చర్యలు తీసుకుంటే బిజెపికి కోపం వస్తుందనే ఉద్దేశంతోనే విచారణ అటకెక్కిందని ప్రచారం జరుగుతోంది. బిజెపి అధ్యక్షులు పురంధేశ్వరి సమక్షంలో 2024 డిసెంబరు 25న బిజెపిలో చేరిన ఆనంద్‌కుమార్ ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిలో ఉన్నారు. రాష్ట్రంలో అధికారం పాలుపంచుకుంటున్న టిడిపి, బిజెపి, జనసేన ఒక్కటై డెయిరీ అక్రమార్కుడు ఆనంద్‌కుమార్ ఫైలును తొక్కిపట్టేశాయన్న చర్చ తాజాగా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజల్లోనూ, పాల రైతుల్లోనూ పెద్ద ఎత్తున సాగుతోంది. ప్రశ్నించడానికే పార్టీని పెట్టానని చెప్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ దీనిపై నోరు మెదపకపోవడం విమర్శలకు తావిస్తోంది. అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం రమేష్, సుజనా చౌదరిలపై కూడా గతంలో విచారణలు ఈ విధంగానే అటకెక్కడాన్ని ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. కమిటీ నివేదిక 2 నెలల్లో అని చెప్పి విశాఖ డెయిరీ అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, రైతులకు దక్కాల్సిన రూ.వందల కోట్లను కుటుంబ విలాసాలకు దారి మళ్లించారని స్పీకర్ అయ్యన్నపాత్రుడుతోపాటు పలువురు టిడిపి నాయకులు అప్పట్లో ఆరోపణలు చేశారు. రెండు నెలల్లో విచారణ పూర్తి చేసి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని శాసనసభా సంఘం చైర్మన్ జ్యోతుల నెహ్రూ అప్పట్లో ప్రకటించారు. రెండేళ్లు కావస్తున్నా విచారణ ఏమైందనే విషయం నేటికీ ప్రకటించలేదు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు చెందిన పాడి రైతులు స్వయంగా అక్రమాల చిట్టాలను టిడిపి నేతలకు పలుమార్లు అందించారు. విశాఖ డెయిరీ యాజమాన్యం లీటరు ఆవు పాలు రైతుల నుంచి రూ.30కు సేకరించి మార్కెట్లో రూ.60కు అమ్ముకుని రూ.వేల కోట్లు ఆర్జించిందని, బోనస్‌లు, పాల ధర వ్యత్యాసాన్ని ఏళ్ల తరబడి చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. సహకార రంగంలోని విశాఖ డెయిరీని టిడిపి హయాంలో డెయిరీ యాజమాన్యం కంపెనీ చట్టంలోకి మార్చేసింది. అప్పటి నుంచి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. 2025 మే 16న జ్యోతుల నెహ్రూ స్వయంగా విశాఖ షీలానగర్‌లోని విశాఖ డెయిరీని సందర్శించి డెయిరీ అక్రమాలపైనా, ఆర్థిక అవకతవకలపైనా పాడి రైతులు తనను కలిసి అనేక ఫిర్యాదులు అందజేశారని, విచారణ జరిపి నిజాలు నిగ్గు తేలుస్తామని, చట్టం నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరని గతంలో ప్రకటించారు. అయినా, ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# చర్చి ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 4**

ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మించిన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిని ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దేవుని కృపతో ప్రతి కుటుంబం శాంతి, సంతోషాలతో నిండాలని, సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందాలని ఆకాంక్షించారు. విశ్వాసం మనుషులను మంచి మార్గంలో నడిపిస్తూ సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. చర్చి సంఘ సభ్యులు మాట్లాడుతూ చర్చి నిర్మాణానికి ప్రారంభ దశలో ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, టీడీపీ మండల అధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, చర్చ్ సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**పిజిఆర్‌యస్‌కు 16 ఫిర్యాదుల వెల్లువ**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**




ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్‌ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఇంచార్జీ మేనేజర్ జునైద్, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతకు సహకరించకపోతే జరిమానాలు, -ట్రేడ్ లైసెన్స్ రద్దు

### 100 శాతం చెత్త సేకరణలో అలసత్వం తగదు : కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు కార్పొరేషన్ : పల్లె వెలుగు మే 4**

నగరంలో ఉన్న వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా నిర్వాహకులు డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, స్వచ్ఛతకు సహకరించకపోతే జరిమాన విధింపు, ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం ఉదయం 2వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. కుమ్మరి గేరి, గడియారం ఆసుపత్రి, పెద్ద మార్కెట్, జమ్మిచెట్టు, జొహరపురం, గాంధీనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పలు దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు లేకపోవడం, ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉండటంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది పరిశుభ్రతపై మరింత పట్టు సాధించాలని, ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి, 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ల వద్ద ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ట్రాలీలను వ్యాపారస్తులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అలాగే వినాయక ఘాట్ వద్ద కేసి కెనాల్‌ను కమిషనర్ పరిశీలించారు. గ్యాంగ్ వర్క్ పెట్టి, శుభ్రం చేయించాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ల నిర్వాహకులపై అసంతృప్తి కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్, అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలపై



అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆహార నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, భోజనాశాల నిర్వహకులతో ఫోన్‌లో మాట్లాడి రుచికరంగా, ప్రమాణాలకు అనుగుణంగా వంటలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఆర్. రాజు, నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు అధికారులది -శిక్ష కార్మికులకు

### 'డిజిగేషన్' మార్పు కోసం పోరాటం

### తిరుపతి 'స్విమ్స్' కార్మికులకు తప్పని తిప్పలు

**తిరుపతి సిటీ : పల్లె వెలుగు మే 4**

తిరుపతి స్విమ్స్ అధికారుల చిన్న పొరబాటుకు వందలాది మంది కార్మికులు శిక్ష అనుభవిస్తున్నారు. కార్పొరేషన్‌లో విలీనం సందర్భంగా టిటిడి, స్విమ్స్ అధికారులు సమర్పించిన ఒప్పంద పత్రాల్లో పోస్టు పేరును తప్పుగా నమోదు చేయడంతో మూడేళ్లుగా వారికి వేతనాలు పెరగలేదు. అధికారుల తప్పిదంతో వారికి ఏ చట్టమూ అమలు కాని అయోమయ పరిస్థితి నెలకొంది. స్విమ్స్ ఆసుపత్రి యాజమాన్యం నుంచి జిల్లా కలెక్టర్, టిటిడి ఉన్నతాధికారుల వరకు అందరూ హామీలు ఇవ్వడం తప్ప అమలు చేసిన పాపాన పోలేదు. అధికారులు చేసిన తప్పిదానికి దాదాపు 700 మంది కార్మికులు అన్యాయమయ్యారు. ఇప్పటి వరకూ ఒక్కో కార్మికుడు రూ. 1.80 లక్షల శ్రమ దోపిడీకి గురయ్యారు. శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో గత 30 సంవత్సరాలుగా వందలాది మంది వార్డు బార్సు, మల్టీపర్పస్ వర్కర్స్, పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. గతంలో తిరుపతిలోని రాస్ సంస్థ, మరికొన్ని సంస్థలు కాంట్రాక్టు పద్ధతిన కార్మికులను హాస్పిటల్‌కు సరఫరా చేసేవి. వైసిపి హయాంలో ఆప్కాస్‌కు ప్రత్యామ్నాయంగా శ్రీలక్ష్మీ శ్రీనివాస మెన్‌పవర్ కార్పొరేషన్ (ఎస్ఎల్ఎస్ఎంపిసి)ను టిటిడి ఏర్పాటు చేసింది. టిటిడి ఆధ్వర్యంలో పని చేసే అన్ని శాఖల్లోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను అందులోకి మార్పు చేసింది. అప్పటి వరకు కార్మికులకు ఇస్తున్న వేతనాలు పెంచుతున్నట్లు నిర్ణయించింది. ఆర్‌సి నెం.ఎస్ఎల్4/01/ ఎస్ఎల్ఎస్ఎంపిసి/ 2023పేరుతో 17.07.2023లో సర్క్యులర్ విడుదల చేసింది. 2023 జులై 22న టిటిడి బోర్డుకు అందజేశారు. సెప్టెంబర్ 9న జరిగిన టిటిడి బోర్డు మీటింగ్‌లో ఆమోదముద్ర వేశారు. 2023 అక్టోబర్ 10 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఎల్ఎస్ఎంపిసికి టిటిడి అందజేసిన పత్రాల్లో స్విమ్స్ అధికారులు వార్డు బార్సుగా పని చేస్తున్న కార్మికులను పారిశుధ్య కార్మికులుగా చూపించారు. కార్పొరేషన్‌లో చేరిన తర్వాత కార్మికులకు రోజుకు కనీసం రూ.600 వేతనం అందాలి. ఏడాదికి మూడు శాతం వేతనాలు పెరగాలి. కానీ కార్మికులకు నెలకు రూ. 11 వేలకు మించి వేతనం రావడం లేదు. రెండు



నెలల తర్వాత తమ గోడును అధికారుల దృష్టికి కార్మికులు తీసుకువెళ్లారు. దీంతో అధికారులు చేసిన తప్పిదం బయటపడింది. వాస్తవానికి ఎస్ఎల్ఎస్ఎంపిసిలో శానిటేషన్ పదమే లేదు. మల్టీపర్పస్ వర్కర్లుగా ఉండాల్సిన వార్డు బార్సును పారిశుధ్య కార్మికులుగా చూపించారు. అధికారులు తప్పిదం వల్ల నెలకు ప్రతి కార్మికుడు రూ.ఆరువేలు నష్టపోతున్నారు. అంటే ఇప్పటికి 30 నెలల కాలంలో ఒక్కో కార్మికుడు రూ. 1.80 లక్షలు శ్రమ దోపిడీకి గురయ్యారు. కార్పొరేషన్‌లో విలీనం అయిన అదే ఆసుపత్రిలోని బెడ్‌సైడ్ అసిస్టెంట్‌లు, సెక్యూరిటీ సిబ్బందికి దశల వారీగా వేతనాలు పెరుగుతున్నాయి. వీరిని మాత్రం పట్టించుకునే నాదుడే లేదు. పైగా ఏ కారణం లేకుండానే సుమారు 60 మంది కార్మికులను విధుల నుంచి తొలగించారు. కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో లేబరు కోర్టుకు వెళ్లడంతో ఆరుగురిని తిరిగి విధుల్లోకి తీసుకున్నారు. 2023, డిసెంబర్ 30 నుంచి వీరు ఉద్యమబాట పట్టారు. వీరు వినతిపత్రం ఇచ్చిన ప్రతి అధికారి వీరి సమస్యను పరిష్కరిస్తామని 'పక్కా' హామీ ఇచ్చిన వారే. అయితే అధికారులు బదిలీ అయ్యారు తప్ప, వీరి సమస్య మాత్రం నేటికీ పరిష్కారం కాలేదు. డిజిగేషన్ మార్పు కోసం తాజాగా వీరు చేస్తున్న రిలేదీక్షలు నేటికీ కొనసాగుతున్నాయి. అధికారులు చేసిన 'చిన్న తప్పిదాన్ని' సరిజేయాలని, దశలవారీగా స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులు దీర్ఘకాలికంగా 'పెద్ద పోరాటాన్నే' నడుపుతున్నారు.

# కల్వల రైతు వేదికలో రైతు వారోత్సవాలు ప్రారంభం

**కేసముద్రం, మే -04**

:కేసముద్రం మండలం కల్వల రైతువేదికలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి శనివారం వరకు జరిగే రైతు వారోత్సవాలలో భాగంగా రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేసముద్రం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ విధానం, దాని ప్రాముఖ్యత, జీవన ఎరువులు ట్రైకోడర్మ, సూడొమొనాస్ ప్రాముఖ్యత, వాడే విధానం, తొలకరి వానలు పడగానే పచ్చిరొట్ట ఎరువులు, జీలుగలు, జనుము, పెసర వంటివి వేసి పూతదశలో దున్నితే నేలల్లో సేంద్రయ శాతం పెరుగుతుందని, వరి, మొక్కజొన్న, పత్తి కొయ్యకాలు పంట వ్యర్థాలు కాల్చకుండా రోటవేటర్ తో దున్నుకున్నట్లయితే సేంద్రియ కార్బనం పెరుగుతుందని, అధిక రసాయన ఎరువులు, మందులు తగ్గియ్యడం ద్వారా భూసార పరిరక్షణ సాధ్యమవుతుందని, మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టి ఎరువుల సమతుల్యత దెబ్బతినకుండా, పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, నానో యూరియా, నానో డిఏపి ల ప్రాముఖ్యత, రాబోయే వానాకాలం వరి విత్తన రకాల ఎంపిక మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.



ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచుకొని, మంచి దిగుబడి పొంది ఆదాయం పెంచుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గుచూపులని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉప సర్పంచ్ పెదగాని రవి, రైతు నాయకులు ఆకుల సుధాకర్, పెరటి వెంకట్రాం నర్సయ్య, చింతనూరి రమేష్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఉపాధి'లో సౌకర్యాలు కరువు

### పొట్ట కూటి కోసం మండుటెండలోనే పని

**కాకినాడ ప్రతినిధి :**



ప్రస్తుతం రాష్ట్రంలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పొట్ట కూటి కోసం మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉపాధి కార్మికులు పనులు చేస్తున్నారు. పని ప్రదేశంలో గుక్కెడు నీరు, నీడ కోసం చలువ పందిళ్లు, సరైన వసతులు లేకపోవడంతో అల్లాడిపోతున్నారు. దీనికి తోడు ముఖ హాజరు సమస్య కార్మికులను మరింతగా వేధిస్తోంది. కాకినాడ జిల్లాలోని 20 మండలాల్లో 280 గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయి. 2.29 లక్షల జాబ్ కార్డులు ఉండగా 2.5 లక్షల మంది వేతనదారులున్నారు. జిల్లాలో ప్రతీ రోజు సగటున 1.4 లక్షల మంది కార్మికులు పనులు చేస్తున్నారు. ప్రస్తుతం 20 నుంచి 22 వేల మంది పనులను వెళ్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా గతంలో పలు సౌకర్యాలు ఉండేవి. 2021 వరకూ పని ప్రదేశంలో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు టెంట్లు ఏర్పాటు చేసేవారు. లీటరు తాగునీటి కోసం రూ.2.50, గునపానికి రూ. పది, పార లేదా తట్టకి రూ.మూడు ఇచ్చేవారని, ఇప్పుడు అవేమీ ఇవ్వడం లేదు. ఐదేళ్ల నుంచి ఈ సౌకర్యాలు కనుమరుగయ్యాయి. పని ప్రదేశంలో టెంట్లు లేకపోవడంతో కార్మికులు మండుటెండల్లోనే పనులు చేస్తున్నారు. నీడలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని పిఠాపురం మండలం మల్లాం గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు దుగ్గాడ శ్రీనివాసరావు, పి.రాయవరానికి చెందిన ఉబా బుల్లబ్బాయి, కలదారి రాఘవ, మంగితుర్తికి చెందిన డెక్కల లాజర్, తిమ్మాపురం గ్రామానికి చెందిన బత్తుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి టెంట్లు సరఫరా లేదని, కొన్ని చోట్ల ఆరోగ్య కేంద్రాల్లో ఇచ్చిన ఒఆర్ఎస్ ప్యాకెట్లను అవసరమైన వారికి అందిస్తున్నామని ఫిల్డ్ అసిస్టెంటు పేర్కొన్నారు. అసౌకర్యాలతో తప్పని అవస్థలు. కుటుంబాలను పోషించుకునేందుకు ఎండైనా తప్పని సరిగా ఉపాధి పనులకు వెళ్తున్నాం. ఎండ తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గతంలో టెంట్లు ఇతర సౌకర్యాలు కల్పించేవారు. ఐదేళ్లుగా ఈ సౌకర్యాలు లేవు. టిడిపి కూటమి ప్రభుత్వం అయినా ఉపాధి కార్మికుల సమస్యలను పట్టించుకోవాలి. ఉబా బుల్లబ్బాయి, ఉపాధి కార్మికుడు, పి.రాయవరం, పిఠాపురం మండలం.సదుపాయాలు కల్పించాలి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. ఇంటి నుంచి నీటిని తెచ్చుకుంటున్నా సరిపోవడం లేదు. నీడ లేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలి.

# గ్రామ పంచాయతీలకు రూ.650 కోట్లు పెండింగ్

**గుంటూరు జిల్లా ప్రతినిధి :**



-నిధుల విడుదలకు కొనసాగుతున్న ప్రభుత్వ ఆంక్షలు. -అధికారుల చుట్టూ తిరుగుతున్న తాజా మాజీ సర్పంచులు.గ్రామ పంచాయతీల్లో గత సర్పంచుల హయాంలో చేసిన పనులు, ఖర్చుల నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం బేకులు వేసింది. గ్రామ సర్పంచుల పదవీ కాలం ఈ నెల 2వ తేదీతో ముగిసింది. గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల బిల్లులను గత నెల 20వ తేదీ నుంచి ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో, బిల్లుల కోసం తాజా మాజీ సర్పంచులు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. గ్రామ పంచాయతీలకు ఈ నెల రెండో తేదీ నుంచి ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించినా వారికి ఇంతవరకు చెక్కు పవర్ ఇవ్వలేదు. దీంతో, బిల్లుల చెల్లింపులో ప్రతిష్టంభన నెలకొనసాగుతోంది. రాష్ట్రంలోని 28 జిల్లాల పరిధిలో 13,326 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రాష్ట్రం మొత్తమ్మీద రూ.650 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం. 2021 ఫిబ్రవరి తొమ్మిది నుంచి 21 వరకు నాలుగు దశల్లో పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అప్పట్లో అధికారంలో ఉన్న వైసిపి మద్దతుదారులు దాదాపు 80 శాతం సర్పంచు పదవులను దక్కించుకుంది. మిగతా 20 శాతం గ్రామ సర్పంచుల పదవులను టిడిపి, జనసేన, బిజెపి, వామపక్ష మద్దతుదారులు గెలుచుకున్నారు. 2024లో ప్రభుత్వం మారడంతో వైసిపికి చెందిన సర్పంచులు కొద్ది శాతం మంది టిడిపిలో చేరారు. 2021 ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడిన రోజే గెలుపొందిన అభ్యర్థులంతా సర్పంచులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అయితే, చెక్ పవర్ ఇచ్చిన రోజు నుంచి ఐదేళ్ల వరకూ వారి పదవీ కాలం వర్తిస్తుందని అప్పటి ప్రభుత్వం 2021 ఏప్రిల్ రెండున ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, సర్పంచుల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ రెండో తేదీ వరకు కొనసాగింది. ఆ తర్వాత ఎన్నికలు జరగకపోవడంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలన అమలులోకి వచ్చింది. ఏటా మార్చిలో పంచాయతీల్లో ఇంటి పన్నుతోపాటు ఇతర పన్నులన్నీ వసూలు చేశారు. అయితే, ఉన్న నిధులను ఖర్చు చేయకుండా, గతంలో చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా మార్చి మూడో వారంలో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు పే అండ్ అక్కౌంట్స్ విభాగాన్ని ఆదేశించింది. దీంతో, పనులు చేసిన కాంట్రాక్టర్లు, సర్పంచులు గత నెల రోజులుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం 2018-19 మధ్య కాలంలో టిడిపి సర్పంచులు చేసిన పనుల బిల్లులను నిలిపివేసిన తరహాలోనే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం తాము చేసిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన బిల్లులను నిలిపివేసిందని సర్పంచులు వాపోతున్నారు. పంచాయతీలోని నిధులన్నింటికీ ఖర్చులు చూపిస్తూ నిధులు డ్రా చేస్తారన్న అనుమానంతో ప్రభుత్వం ఆంక్షలు పెట్టిందని అధికార వర్గాలు తెలిపాయి. మూడు నెలలుగా పంచాయతీ ఉద్యోగులకు అందని జీతాలు. విధించడంతో పంచాయతీల్లోని తాత్కాలిక ఉద్యోగులు, దినసరి కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లింపులు నిలిచిపోయాయి.

# పంట కొనుగోళ్లకు కేంద్రం రాంరాం

**ఎంఎస్‌పి క్రాప్స్‌కు సైతం పిడిపి**
**నిరుడు రాష్ట్రంలో ప్రయోగం**
**మొక్కజొన్న రైతుకు ఇదే శాపం కూటమి ప్రభుత్వ లేఖలు కంటి తుడుపే**

**అమరావతి : పల్లె వెలుగు మే 4**



అన్ని పంటలకూ కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గ్యారంటీ చేస్తూ చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులకనుగుణంగా ఉత్పత్తి ఖర్చులకు యాభై శాతం కలిపి (సి2) ఎంఎస్‌పి అమలు చేయాలని రైతులు ఆందోళనలు చేస్తుండగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మొత్తానికే పంటల సేకరణకు రాం రాం పలుకుతోంది. మార్కెట్‌లో రైతులకు పంట ధరలు పతనమైన సందర్భాల్లో ప్రభుత్వ సంస్థలు నేరుగా మార్కెట్‌లో జోక్యం చేసుకొని ఎంఎస్‌పిపై పంటలను కొనుగోలు చేసేవి. ఎంఎస్‌పి లేని పంటలను సైతం ప్రైస్ సపోర్ట్ స్కీం (పిఎస్‌ఎస్) కింద రైతులు నష్టపోకుండా ధర నిర్ణయించి కొనుగోలు చేసేవి. ఇక నుంచి ప్రభుత్వ సంస్థలు నేరుగా రైతుల నుంచి పంటలను సేకరించవు. ఎంఎస్‌పి లేని కొన్ని పంటలకు గతేడాది ప్రయోగాత్మకంగా ప్రైస్ డిఫరెన్స్ పేమెంట్ (పిడిపి)ను కేంద్రం అమలు చేసింది. సదరు ప్రయోగంలో కూటమి పాలనలోని ఆంధ్రప్రదేశ్ కూడా ఉంది. పైలెట్ ప్రాజెక్టు పేరిటకోకో, ఉల్లిపాయలు, చిత్తూరులో తోతాపురి మామిడి, పంటలకు పిడిపిని అమలు చేసింది. మిర్చికి పిడిపి అమలు చేస్తామని ప్రకటించి రైతుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఈ సంవత్సరం ఎంఎస్‌పి ఉన్న పంటలకు సైతం పిడిపిని అమలు చేస్తోంది. ఈ విధానం ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థల నుంచి మొక్కజొన్న సేకరణకు శాపంగా మారింది. మొక్కజొన్న ధర అమాంతం పడిపోయినా, రైతులు ఆర్తనాదాలు పెక్కటిల్లుతున్నా ప్రభుత్వ సంస్థలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించట్లేదు. రాష్ట్ర రైతాంగం కష్ట నష్టాలను పట్టించుకోకుండా టిడిపి కూటమి ప్రభుత్వం కేంద్రానికి పిడిపి కోసం లేఖల ద్వారా వేడుకుంటోంది. తాను పంటల కొనుగోళ్లకు సిద్ధపడకుండా రైతులను వారి మానాన వారిని వదిలేసింది. భారం నెపం. రైతులు వందల రకాల పంటలను పండిస్తుండగా కేంద్రం 24 పంటలకే ఎంఎస్‌పి ప్రకటిస్తోంది. ఎంఎస్‌పి ఉన్నా సక్రమంగా అమలు కాక వ్యాపారులు, దళారుల చేతుల్లో రైతులు దోపిడీకి గురవుతున్నారు. ఎంఎస్‌పి లేని పంటలు పండించే రైతుల సమస్యలు చెప్పనలవికాదు. కాగా ఎంఎస్‌పి ఉన్న పంటలక్కూడా ధరలు పతనమైన సందర్భాల్లో ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకొని రైతుల నుంచి నేరుగా పంటలను సేకరిస్తే, వ్యాపారులు కొంతైనా దిగొచ్చే అవకాశం ఉంది. ఆ మేరకు కొంతైనా రైతులకు ధర వస్తుంది. ఈ విధానం అమలులో ఉంది. అయితే, పంటల సేకరణ ఖర్చుతో కూడుకున్నదని మోడీ ప్రభుత్వం భావించింది. సేకరించిన పంటల నిల్వ, నిర్వహణ, అమ్మకం.. ఇబ్బందులని పేర్కొని క్రమంగా పంటల సేకరణ నుంచి వైదొలుగుతోంది. అందులో భాగంగా ఎఫ్‌సిఐ, నాఫెడ్ వంటి సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. రైతులకు డైరెక్టు బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి-నగదు బదిలీ)ను ఎంచుకుంది. ప్రభుత్వం పంటలను రైతుల నుంచి సేకరించదు. నిర్ణయించిన ఎంఎస్‌పి కంటే తక్కువకు రైతులు అమ్ముకుంటే, ఆ వ్యత్యాసాన్ని (ప్రైస్ డిఫరెన్స్ పేమెంట్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిఫ్టీ ఫిఫ్టీ నిష్పత్తిలో రైతుల ఖాతాలో జమ చేస్తాయి. అది కూడా పండిన పంటలో 25 శాతానికే. తతిమ్మా 75 శాతం పంటనూ వ్యాపారులకు, వాళ్లు చెప్పిన ధరకు రైతులు తెగనమ్ముకోవాలి. లేఖలు బుట్ట దాఖలు రాష్ట్రంలో ఈ రబీలో మొక్కజొన్న విస్తారంగా పండింది. మిర్చి, పత్తి, పొగాకు, తదితర పంటలకు నిరుడు ధర లేకపోవడంతో పలు జిల్లాల్లో రైతులు మొక్కజొన్న వైపు మళ్లడంతో సాధారణ విస్తీర్ణం 5 లక్షల ఎకరాలుకాగా, పన్నెండున్నర లక్షల ఎకరాలకు అమాంతం పెరిగింది. ఒకేసారి ఏడున్నర లక్షల ఎకరాలు పెరిగాయి. దానికితోడు ఖరీఫ్‌లో నాలున్నర లక్షల ఎకరాల్లో సాగైంది. వాతావరణం అనుకూలంచడంతో రబీ దిగుబడి ఆశాజనకంగా ఉంది. మొత్తమ్మీద 60 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. నిత్యం ఎఐ, అగ్రిటెక్, వంటి మాటలు వల్లించే ప్రభుత్వానికి ఈ విషయాలు తెలుస్తాయి. రైతులకు ధరలు పడిపోయాక గత మార్చి చివరిలో ముఖ్యమంత్రి కేంద్రానికి లేఖ రాశారు. అది కూడా కొనుగోలుకు కాకుండా పిడిపి గురించి రాశారు. వంద శాతం పంటకు అమలు చేయాలని, వందశాతం నిధులను భరించాలని అభ్యర్ధించారు. పిడిపి విధానమే రైతులను మోసగించేది కాగా దాన్ని అమలు చేయాలని, నిబంధనలు సడలించాలని కోరారు. అవి కంటి తుడుపేనని తెలుస్తోంది. కేంద్రం సైతం రాష్ట్రం అభ్యర్ధనలను బుట్టదాఖలు చేసిందని సమాచారం. కాగా మొక్కజొన్న కొనుగోలుకు కూటమి ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు నేటికీ ముందుకు రావట్లేదు. రాష్ట్రంలో మొక్కజొన్న వినియోగం 30 లక్షల టన్నుల వరకు ఉంది. పౌల్ట్రీ, పశువుల మేత, ఇథనాల్ తయారీ, ఇతర పారిశ్రామిక అవసరాలు, మొక్కజొన్న పిండి తయారీ, ప్రజల దైనందిన వాడకం కోసం వాడుతున్నారు. ఎగుమతులు ఉన్నా మన వద్ద సాగు ఖర్చులు ఇతర దేశాల్లో కంటే అధికం. అందువల్ల ప్రపంచ మార్కెట్‌లో మన మొక్కజొన్న అంతగా పోటీ పడలేకపోతోంది. ఈ సమయంలో రాష్ట్రంలోని పరిశ్రమల వినియోగదారులతో రైతుల నుంచి ఎంఎస్‌పికి కొనుగోలు చేయించే అవకాశం ఉఉన్నా ప్రభుత్వం ఆ ప్రయత్నం చేయడంలేదు. పిడిపి అనేది సంక్లిష్టమైనది. ఇ-క్రాప్‌తో సహా పక్కాగా రికార్డులలో రైతుల పేర్లు ఉంటే వారికే నగదు బదిలీ అవుతుంది. కౌలు రైతులకు రికార్డుల్లేవు కనుక వారికి పిడిపి అవకాశం చాలా తక్కువ. రాష్ట్రంలోని రైతుల్లో 45 శాతం ఉన్న కౌలు రైతులకు ఈ విధానం నష్టం. అయినా కూటమి ప్రభుత్వం కేంద్రం దారిలో పిడిపి పాట పాడుతోంది.

# భూ కబ్జాలపై 'వైసీపీ' సమర శంఖం

**బస్తిపాడు సరిహద్దుల్లో కోట్లాది రూపాయల 'గ్రామకంఠం'పై కన్నేసిన తమ్ముళ్లు**
**కల్లూరు మండల నేతల సవాల్: 'మీరు నిజాయితీపరులైతే రేపే సర్వేకు రండి'**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని పేదల భూములపై పడుతున్న టీడీపీ నాయకుల అక్రమ ఆకలిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల నేతలు తీవ్రంగా ఎండగట్టారు. కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ పొలిమేరలోని 'సమాధుల పల్లె'లో కోట్ల విలువైన గ్రామకంఠం భూమిని టీడీపీ నేతలు కబ్జా చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం స్పందించకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాలతో బాధిత రైతులతో కలిసి వారు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఆక్రమణల పర్వం.. అడ్డగోలు సాగు! బస్తిపాడు నేత కల్లా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, సర్వే నంబర్ 382లోని సుమారు 1.93 ఎకరాల భూమిని టీడీపీ నాయకులు బరితెగించి ఆక్రమిస్తున్నారని మండిపడ్డారు. గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో నేరుగా క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు తెలిపారు. "మా ప్రభుత్వం వచ్చింది.. మేము ఏమైనా చేస్తాం" అనే ధోరణిలో రైతులను బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ మానేసి, అధికారులతో సర్వే చేయించి నిజాలు బయటపెట్టాలని నాగరాజు తదితరులకు సవాల్ విసిరారు. దొంగ రిజిస్ట్రేషన్ల బండారం బయటపెడతాం! మార్కాపురం సర్పంచ్ మద్దిలేటి టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజనేయులపై నిప్పులు చెరిగారు. "నువ్వు నిజాయితీపరుడివైతే స్మశాన భూములను మీ కుటుంబ సభ్యుల పేరు మీద ఎలా రిజిస్టర్ చేసుకున్నావో సమాధానం చెప్పు" అని నిలదీశారు. 87దీ సర్వే నంబర్లోని 47 సెంట్లు, అలాగే 77 సర్వే నంబర్ పేరిట చేసిన దొంగ రిజిస్ట్రేషన్ల డాక్యుమెంట్లు (నం. 280, 82, 83, 84, 85) తమ వద్ద ఉన్నాయని హెచ్చరించారు. అభివృద్ధి చేసే ఉద్దేశం ఉంటే స్మశానాలు, వాటర్ ట్యాంకులను కబ్జా చేస్తారా? అని ప్రశ్నించారు. బాధితుడు మీ పార్టీ వాడే.. అన్యాయం కనిపిస్తలేదా? చిన్నటేకూరు ఈశ్వరయ్య మాట్లాడుతూ, టీడీపీ ఆరోపణల్లో పసలేదని, బాధితుడు సాక్షాత్తూ టీడీపీ కార్యకర్త అయిన ఒక బీసీ రైతేనని గుర్తుచేశారు. సర్వే నంబర్ 382, 388లో రికార్డులకు, గ్రౌండ్‌లో ఉన్న భూమికి పొంతన లేదని, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. "మేము ఒక్క సెంటు భూమి ఆక్రమించినా వదులుకోవడానికి సిద్ధం.. రేపే ఎ=ా, సర్వేయర్‌ను తీసుకురండి.. తేల్చుకుందాం" అంటూ సవాల్ విసిరారు. 2014 తర్వాతే అసలైన అర్హుల పేర్లు తొలగించి భూముల మాయాజాలం జరిగిందని ఆరోపించారు. పాల్గొన్న నేతలు: ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పుసులూరు రామకృష్ణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, నాయకల్ చంద్రా రెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, బొల్లవరం చాంద్, పర్ల అశోక్ రెడ్డి, మార్కాపురం గణమద్దిలేటి, పర్ల సుంకన్న, చెట్ల మల్లాపురం భూపాల్ రెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి, లక్ష్మీపురం సత్యం రెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మి కాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల వద్ద డస్ట్ బిన్‌లు తప్పనిసరి

## -కమిషనర్ చల్లా ఓబులేసు















**స్వచ్ఛతకు సహకరించకపోతే జరిమానాలు, ట్రేడ్ లైసెన్స్ రద్దు -100 శాతం చెత్త సేకరణలో అలసత్వం తగదు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో ఉన్న వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా నిర్వాహకులు డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, స్వచ్ఛతకు సహకరించకపోతే జరిమాన విధింపు, ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. సోమవారం ఉదయం 2వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. కుమ్మరి గేరి, గడియారం ఆసుపత్రి, పెద్ద మార్కెట్, జమ్మిచెట్టు, జొహరపురం, గాంధీనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పలు దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు లేకపోవడం, ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉండటంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య పర్యవేక్షక సిబ్బంది పరిశుభ్రతపై మరింత పట్టు సాధించాలని, ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి, 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్ల వద్ద ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ట్రాలీలను వ్యాపారస్తులు సమర్ధవంతంగా వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అలాగే వినాయక ఘాట్ వద్ద కేసి కెనాల్‌ను కమిషనర్ పరిశీలించారు. గ్యాంగ్ వర్క్ పెట్టి, శుభ్రం చేయించాలని ఆదేశించారు.దఅన్న క్యాంటీన్ల నిర్వహకులపై అసంతృప్తి. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్, అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆహార నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్, భోజనాశాల నిర్వహకులతో ఫోన్‌లో మాట్లాడి రుచికరంగా, ప్రమాణాలకు అనుగుణంగా వంటలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఆర్. రాజు, నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న చేను దగ్ధం



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (మే 4) :--**

బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామం లొ కౌలురైతు గోనేలతిమ్మరాజు ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగుచేసారు. అందులో 2ఎకరాలు మూడురోజులక్రీతం కోత కోశారు మిగిలిన నాలుగు ఎకరాలు గాలికి కింద పడినందువల్ల కూలీలతో కంకులు వీడిపించి 10ట్రాక్టర్ లు కుప్పపోశారు మధ్యాహ్నం 1.30జూఎ సమయం లొ గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటిచ్చారు ట్రాక్టరు తో సహ 4ఎకరాల మొక్కజొన్న కాలిపోయింది గ్రామస్థులు ఎంత ప్రయత్నం చేసిన మంటలు అదుపులోకి రాకపోవడం తో పైరింజన్ తో మంటలు అదుపు చేశారు. దదాపు 12లక్షలు నష్టం వచ్చిందని రైతు తెలిపారు.ప్రభుత్వం సహాయంచేసి ఆదుకోవాలనితెలిపారు.



## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చారిత్రాత్మక విజయం గజ్జెహళ్లిలో సంబరాలు



**హోళగుంద పల్లె వెలుగు మే -04**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దీర్ఘకాలంగా టీఎంసీ కంచుకోటగా ఉన్న ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించి చారిత్రాత్మక విజయాన్ని సాధించిన సందర్భంగా గజ్జెహళ్లి గ్రామంలో బీజేపీ నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు సి. రామలింగ మాట్లాడుతూ, “సాధిస్తాం అఖండ భారతాన్ని సాధిస్తాం… పోరాడుతాం అఖండ భారతాన్ని కాషాయం మయం చేసేంతవరకు పోరాడుతాం… జై శ్రీరామ్” అని నినాదాలు చేశారు. పార్టీ విజయం దేశవ్యాప్తంగా మార్పుకు సంకేతమని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరి మల్ల, దాసరి రామ, నబీ రసూల్, రంగస్వామి, బీమా, మల్లేష్, పెద్దముకయ్య, బసట్టి, గాది, లింగేష్, రమేష్ ఆచారి, సిద్ధి లింగాచారి, తిరుమల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పటాకులు పేల్చుతూ, స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు.

## కర్నూలులో విషాదం: న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకుడు ఆత్మహత్య

**రాజేశ్వరి నగర్‌లో కలకలం.. ఫ్యాన్‌కు ఉరివేసుకుని సాయి శివ మృతి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



నగరంలోని రాజేశ్వరి నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంక్ పక్కనే నివాసముంటూ, అక్కడే ‘శివ న్యూట్రిషన్ సెంటర్‘ నిర్వహిస్తున్న ఆముదాలపల్లి సాయి శివ (34) అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నారు. ఘటన వివరాల్లోకి వెళ్తే: సాయి శివ ఆదివారం (మే 3) రాత్రి తన గదిలోకి వెళ్లి పడుకున్నారు. సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో సెంటర్ కు వచ్చే కస్టమర్లు ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. తలుపులు తట్టినా తీయకపోవడంతో అనుమానం వచ్చిన కస్టమర్లు బలవంతంగా తలుపులు విరగ్గొట్టి లోపలికి వెళ్లి చూడగా, సాయి శివ బెడ్ కవర్ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు సాయి శివ తండ్రి గతంలోనే మరణించగా, ప్రస్తుతం ఆయన తల్లి అంకమ్మ గారితో కలిసి నివసిస్తున్నారు. చేతికందిన కొడుకు అకాల మరణంతో తల్లి అంకమ్మ గుండెలవిసేలా రోదిస్తున్నారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కాయితోజు లక్ష్మిసోమన్న గృహ ప్రవేశానికి హాజరైన చిలువేరు సమ్మి గౌడ్

**కేసముద్రం, మే -04**



మిత్రులు, కుటుంబసభ్యులు కాయితోజు లక్ష్మిసోమన్న దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ తన సోదరుడు సాయి గౌడ్ తో కలిసి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సమ్మి గౌడ్ గృహ యజమానుల కుటుంబ సభ్యులను పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించి, వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఆయన అందించిన పట్టు వస్త్రాలు కేవలం బహుమతిగా కాకుండా, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచాయి. అనంతరం పూజ కార్యక్రమాలను ఆచార సంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. వ్రతాంతరంలో స్వామివారి తీర్థప్రసాదాలను వినమ్రంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలాంటి శుభసందర్భాల్లో పరస్పరం ఆనందాన్ని పంచుకోవడం మన సంస్కృతికి అద్దం పడుతుంది. మన మధ్య ప్రేమాభిమానాలు, సేవా భావం పెరిగితే సమాజం మరింత బలపడుతుంది. ఈ నూతన గృహంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గృహానికి ఆశీస్సులు అందజేశారు. వేడుక అంతా ఆధ్యాత్మికత, ఆనందోత్సాహాలతో కళకళలాడింది.

## హజ్ కు బయలుదేరిన 185 మంది ఏపీ యాత్రికులు





**హైదరాబాద్ హజ్ క్యాంపు వద్ద వీడ్కోలు పలికిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్,**

**మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్లి**

**ఆధునిక వసతులు కల్పించిన ప్రభుత్వానికి హాజీల కృతజ్ఞతలులి**

**అమరావతి, మే 04. పల్లె వెలుగు :**

హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం శంషాబాద్ విమానాశ్రయం నుండి 185 మంది ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన యాత్రికులు హజ్ యాత్రకు సోమవారం బయలుదేరి వెళ్లారు. విడిది కేంద్రం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరిన హాజీల తరలింపు వాహనాలను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు యమ్ఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు మొదటి విమానం, ఆ తర్వాత రెండు విమానాల్లో మొత్తం 185 మంది యాత్రికులు హజ్ కు బయలుదేరి వెళ్లినట్లు మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేసిన వసతి విడిది కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఏపీ నుంచి 1202మంది యాత్రికులు హజ్ కు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం ఎంపిక చేసుకోవడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వీరందరూ ఈనెల 21వ తేదీ వరకు దశలు వారిగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర హజ్ యాత్రికులకు ఇతర రాష్ట్రాలలోని ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా విడిది వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విడిది, భోజన, ప్రార్థన వసతులతో పాటు వైద్య శిబిరాలు, కరెన్సీ మార్పిడి, వీసా పత్రాల పరిశీలన, బోర్డింగ్ పాసుల జారీ తదితర అంశాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి విశదీకరించే ఏర్పాట్లు, సహాయ సహకారాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.గత నెల 18,19 వ తేదీలలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర హజ్ యాత్రకు 333 మంది యాత్రికులు వెళ్లిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఏంబార్కేషన్ కేంద్రం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి విడిది సౌకర్యాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా, ఘనంగా జరిగాయని హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజా నగరంలో పల్లె నిద్ర -చట్టాలపై అవగాహన





**శిరివెళ్ల (పల్లె వెలుగు) :-**

సిరివెళ్ల మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో శిరివెళ్ల పోలీస్ స్టేషన్ అధికారులుపల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీసులు నిర్వహిస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంతో ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నామని ఎస్సై మదు సూదన తెలిపారు.సోమవారం రాత్రి శిరివెళ్ల పోలీసుస్టేషన్ పరిధిలోని గాంధీనగరం,రాజానగరం గ్రామాలకు సంబంధించిన ప్రజలతో రాజనగరం గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పల్లె నిద్ర కార్యక్రమంతో ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని కలిగిస్తున్నామన్నారు. నేరాల నియంత్రణ, ప్రజల సహకారంతో పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయడమే పల్లె నిద్ర ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న గొడవలు పెద్ద నేరాలుగాను, శాంతిభద్రతల సమస్యగా మారే అవకాశముందని, ఇలాంటి అంశాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, చర్యలు చేపడు తున్నామన్నారు. పోలీసు స్టేషన్ కు వెళ్ళకుండానే వారి సమస్యలను నేరుగా పోలీసు అధికారులకు తెలిపేందుకు పల్లెనిద్ర’ ఒక వేదికగా నిలుస్తుంద న్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విషయాలను, గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల మధ్యగల విభేదాలను, భూతగాదాలను క్షేత్ర స్థాయిలో గుర్తించి, శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసేందుకు, ప్రజలకు రక్షణగా నిలిచే చట్టాలు, సైబరు మోసాలు, బాల్యవివాహాలు, రహదారి భద్రతపట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎస్సై మదు సూదన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి సుబ్బారావు,శాఖమూరి అంజయ్య,శృంగవరపు సుబ్రమణ్యం, అడుసుమిల్లి లక్ష్మణరావు,కోనేరు రాఘవేంద్ర రావు, నారిశెట్టి శంకర్,మావిడు వేణు, బొబ్బ నాగేశ్వరరావు,ఆలపాటి పూర్ణచంద్రరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కన్నీరు పెడితే రాజ్యం ఏమవుతుంది

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నిలదీత.**

**కేసముద్రం, మే 04 (పల్లె వెలుగు) :-**



ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు కన్నీరు పెట్టిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, వారి గోడును విని, ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అధికారుల తీరుపై శంకర్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ కార్యాలయాలకు తాళాలు వేసి, రైతులను బయట అమ్ముకోమని అధికారులు చెప్పడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. “ప్రభుత్వ మార్కెట్లు మూసేస్తే రైతులు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలని నిలదీశారు. ఇదే అదునుగా ప్రైవేట్ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ట్రాక్టర్ వరి ధాన్యానికి ఏకంగా 30 కేజీల తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వం ఇచ్చే బస్తాలను ఇప్పుడు రైతుల చేతే కొనిపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట విలువలో 1 శాతం కట్ చేసుకుని, డబ్బుల కోసం 10 రోజులు వేచి చూసేలా చేస్తున్నారని చెప్పారు. పాలకవర్గం, అధికారులు ఈ దోపిడీని చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే వ్యవసాయ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేసముద్రం రైతుల పంటను త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు వెనుతిరిగే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి, మర్రి రంగారావు, మండల మాజీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు వీరు నాయక్, వార్డు కౌన్సిలర్లు వినయ్ రెడ్డి, దూడేపాక కృష్ణ, సర్పంచులు ఈసం లక్ష్మీనారాయణ, ఎదరబోయిన సూరయ్య, బోడ వీరన్న, ఏర్పుల కుమారస్వామి, కందునూరి మహేష్, అంకుష్, తోట శ్రీను, హరినాయక్, రవీందర్ రెడ్డి, హుస్సేన్ నాయక్, నాగుల్ మీరా, పాషా, బానోత్ వెంకన్న, గణేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి బిజెపి కార్యకర్తకు నేను ఉన్నానని ధైర్యం చెప్పిన జిల్లా అధికార ప్రతినిధి దేశాయ్ గురురాజ్







నందవరంలో జెండా ఆవిష్కరించిన బిజెపి నాయకులు

**నందవరం, పల్లె వెలుగు మే 04**

ఎమ్మిగనూరు నియోజకవర్గం లో నందవరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బీజేపీ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజు దేశాయ్ ఆధ్వర్యంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తో రామకృష్ణ,మిట్ట రమేష్ అయ్యా,పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అనంతరం పార్టీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధి లక్ష్యాలపై ప్రసంగిస్తూ కార్యకర్తలను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ పట్ల విశ్వాసంతో ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు పార్టీ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలోజిల్లా అద్యక్షులు అక్కమతోట రామకృష్ణ,రాష్ట్ర బిల్డింగ్ కమిటి చైర్మన్ విట్టా రమేశ్ అయ్య,బిజెపి రాష్ట్ర నాయకురాలు గీతా మాధురి, జిల్లా అదికార ప్రతినిధి గురురా జ్ దేశాయ్, జిల్లా మహిళా మోర్చ అద్యక్షులు సుజాత, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఎన్ ఈరన్న, జిల్ల కార్యదర్శి మాలతి ఎమ్మిగనూరు పట్టణ అద్యక్షులు ఎ+ూ దయసాగర్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, జిల్లా మహిలా మోర్చ ఉపాధ్యక్షులు పద్మవతి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ, ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులు కురువ బడేసాబ్ ,జిల్ల లీగల్ సెల్ ఉపాధ్యక్షులు అడ్వకేట్ వడ్డె ఉరుకుంద,కార్యకర్తలు నినాదాలతో ఉత్సాహంగా నాయకులకు మద్దతు తెలిపారు.

# క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధం







కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి వెల్లడి

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం జాతీయస్థాయిలో మా పోరాటం

దళిత క్రైస్తవుల సదస్సుకు భారీగా తరలివచ్చిన ప్రజలు

**ఎమ్మిగనూరు పల్లె తెలుగు మే 4**

క్రైస్తవ మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని, ఎస్సీ హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు తీర్పునివ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, ఈ తీర్పును పునర్విచారణకు రాజ్యాంగ బెంచ్ కు పంపాలని, క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలు గానే కొనసాగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటి ప్రధాన కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి పేర్కొన్నారు. సోమవారం కర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ రాజేశ్వరి హోటల్ ఫంక్షన్ హాల్ నందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు యస్. దేవసహాయం అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆనంద్ బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగ, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మాల మధు బాబు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, సిఐటియు ఎమ్మిగనూరు ప్రాంతీయ కమిటి అధ్యక్షులు సి. గోవిందు,ఎరుకల హక్కుల పోరాట సమితి, ఉపాధ్యాయులు ఎరుకుల కృష్ణ, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం (ఏపి డీకేఎస్) కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కరుణాకర్ తదితరులు ప్రజలను ఉద్దేశించి సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన వారి సామాజిక పరిస్థితులు, హోదా ఎక్కడ మారలేదని, హోదా గౌరవం కూడా ఎక్కడ పెరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీలకు మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. దళితులకు, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగడానికి, కల్పించడానికి జాతీయ స్థాయిలో కెవిపిఎస్ కలిసి వచ్చే వ్యక్తులతోనూ, శక్తులతోనూ పోరాటం కొనసాగిస్తుందని భరోసా ను ఇచ్చారు. మతం మారిన అగ్రకులాలకు పేదరికం పేరుతో ఈ.డబ్ల్యూ.ఎస్. ద్వారా 10 శాతం రిజర్వేషన్లు పొందుతున్నప్పుడు, క్రైస్తవ మతం మారిన దళితులు రిజర్వేషన్లు ఎందుకు పొందరాదని ఆవేదన వ్యక్తం చేశారు. 1956లో సిక్కు మతంలోని దళితులకు, 1990 లో బౌద్ధమతంలోని దళితులకు ఎస్సీ హోదా కల్పించినప్పుడు క్రైస్తవ మతంలోని దళితులు మాత్రం ఏ పాపం చేశారని మండిపడ్డారు. ఎస్టీ కులాలు క్రైస్తవ మతం మార్చుకుంటే ఎస్టీలు గానే కొనసాగుతున్నప్పుడు, అగ్రకులాలు క్రైస్తవ మతం మార్చుకుంటే అగ్రకులాలు గానే చలామణి అవు తున్నప్పుడు, క్రైస్తవ మతం మారిన దళితులు మాత్రం ఎందుకు దళితులుగా ఉండరాదని ప్రశ్నించారు. దళితుల మత స్వాతంత్ర్య హక్కును హరించి వేస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మతం మారిన దళితులకు రక్షణ కల్పించాలని, దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ హోదా కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాక్షిగా నినదిస్తూ.వేదికపై నేతలంతా చేతులెత్తి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల అసోసియేషన్ నాయకులు రెవ.యోహాను, రెవ. వీరేశ్, రెవ.ఎలీషా, రెవ.జాన్ సామే లు, రెవ.ఆశేర్ భూషణం, రెవ. జీవన్ బాబు, రెవ.యోహా షువ,జిల్లా ఉపాధ్యక్షులు గంజ హళ్ళి మహాదేవ్ మాదిగ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగప్ప, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి యస్. రాజు, మహిళా నాయకురాలు ఇ లాది జయమ్మ, కెవిపియస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, సుమాల రాజు, మాల రాజా రమేష్, కోటేకల్ చిన్నప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాల హర్వి దావీదు, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ క్లాస్ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న



**నందవరం పల్లె వెలుగు మే 4**



నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాలు మేరకు అలాగే కనక వీడు గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు టెన్త్ క్లాస్ ఫలితాల్లో స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులకు టిడిపి పార్టీ ఆఫీస్ లో విద్యార్థిని లకు విద్యార్థులకు సన్మానం చేయడం జరిగినది 600 మార్కులు గాను 532 మార్కులు వచ్చిన విద్యార్థిని శిరీషమ్మ మరియు ఈడిగ గీతాంజలి 5 0 5 మార్కులు ఈడిగ వీరేంద్ర 5 0 1 మార్కు మంగలి శారద 496 కుమ్మరి శ్రీవేణి 492 మార్కులు రావడం జరిగినది ఈరోజు విద్యార్థులకు టిడిపి పార్టీ గుర్తించి టిడిపి పార్టీ ఆఫీసు లో గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న వాళ్లకు సన్మానం చేయడం జరిగినది ఈ స్కోరు వచ్చినందుకు 100% గానూ 55% ఉత్తీర్ణత సాధించినందుకు మొట్టమొదటిగా హెడ్మాస్టర్ గా ప్రధాని ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు రాబోయే రోజుల్లో పర్సంటేజ్ పెంచాలని కనక వీడిలో జెపిఎస్ జడ్పీహెచ్ స్కూల్లో రాష్ట్ర స్థాయిలో కనకవీడు గ్రామాన్ని నిలబెట్టాలని ఉపాధ్యాయులకు గ్రామ అధ్యక్షుడు డబ్బా ఈరన్న , ఆమోస్ ,పురుషోత్తం, డీలర్ దుబ్బన్న, శివ వెంకటేష్ ఈరన్న స్వామి, ఉరుకుంద, గౌడు, పాల్గొన్నారు



# గంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

గ్రంథాల యోద్యమ పితా మహులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

**కావలి : మే 04 (పల్లె వెలుగు)**

సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లు తు న్నాయని సామాజిక వేత్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. కావలి మండలం మాతినపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయోద్యమ పితామహులకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నవరం హనుమాకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలు సందర్శిస్తూ పుస్తకపఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంచుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు హనుమ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు యువత పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలంటే పుస్తక పఠనమే ఏకైక మార్గం అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామచంద్ర, కృష్ణయ్య, సుచరిత, మల్లికార్జున రావు కలసి గ్రంథాలయోద్యమ పితామహులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్ తదితరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com